# తొలి అక్షరం

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 208 పేజీలు - 08 శనివారం 21 జూన్ 2025

## ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోం: నాయిని

**తొలి అక్షరం/వరంగల్,జూన్ 20:** సీనియర్ నేతగా ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోం అని ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి తెలిపారు. కొండా మురళి వ్యాఖ్యలపై హైకమాండ్‌కు ఫిర్యాదు చేస్తాం అని అన్నారు. ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికైనా ఈ విషయంపై అధిష్టానం ఆలోచన చేయాలని చెప్పారు. ఎవరైనా సరే పార్టీ లైన్ దాటి మాట్లాడొద్దు అని హెచ్చరించారు. లోకల్ బాడీ ఎన్నికల సమయంలో ఇలా మాట్లాడటం సరికాదని విమర్శించారు. మీ పాపాలు కులాన్ని అడ్డుపెట్టుకుంటే పోతాయా? అని నాయని రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు.

## కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం

- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



## బలమైన అభివృద్ధి దిశగా బీహార్ పయనం

- ఆటవిక రాజ్యం నుంచి బీహార్‌ను బయటపడేశాం
- 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లు వేశాం
- 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్, 26 కోట్ల మందికి మంచినీటి సరఫరా
- పేదలకు మరో మూడుకోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తాం
- మళ్లీ ఆటవిక రాజ్యాన్ని రాకుండా అడ్డుకోవాలి
- బీహార్ పర్యటనలో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు



**తొలి అక్షరం/పాట్నా, జూన్ 20 :** బీహార్‌ను ఆటవిక రాజ్యంలోకి నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బిహార్‌లో తాజాగా మరోసారి పర్యటించిన మోదీ.. కాంగ్రెస్, ఆర్జేడీ కూటమిపై నిప్పులు చెరిగారు. బిహార్‌ను 'లైసెన్స్ రాజ్' సుదీర్ఘ కాలం పేదరికంలోనే ఉంచిందని, ఇందులో దళితులే అతిపెద్ద బాధితులుగా మారారని ఆరోపించారు. రాష్ట్రంలోని సివాన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన.. ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని,

మిగతావి 2లో

## ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే...

- వారిని ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర
- ఇంగ్లీష్ ఒక వారదిలాంటి భాష మాత్రమే..
- అమిత్ షా వ్ఆయఖ్యలకు ఎక్స్ వేదికగా రాహుల్ కౌంటర్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 20 :** ఇంగ్లీష్ మాట్లాడే వాళ్లు త్వరలోనే సిగ్గుపడాల్సి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ శుక్రవారంనాడు తప్పుపట్టారు. దేశంలోని పేద పిల్లలను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని అన్నారు. 'ఇంగ్లీష్ అనేది డ్యామ్ కాదు, ఒక బ్రిడ్జి. ఇంగ్లీష్ అంటే సిగ్గు కాదు, పవర్. ఇంగ్లీషు అనేది ఒక చైన్ కాదు, చైన్‌లను బ్రేక్ చేసే పరికరం. ఇండియాలోని పేద పిల్లలు ఇంగ్లీష్ చదువుకోవడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు

మిగతావి 2లో



## విశాఖ చేరుకున్న ప్రధాని మోడీ

- విమానాశ్రయంలో గవర్నర్, చంద్రబాబు స్వాగతం

**తొలి అక్షరం/విశాఖపట్నం, జూన్ 20 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం విశాఖకు చేరుకున్నారు. అంతర్జాతీయ యోగాలో పాల్గొనేందుకు ఒడిశా నుంచి నేరుగా విశ్వాఖకు వచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు,

మిగతావి 2లో

## బనకచర్లపై ఎపి సిఎంతో చర్చలకు సిద్ధం

- జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం
- ఎపితో కలసి వెళ్లాలన్నదే మా సిద్ధాంతం
- ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు
- 23న కేబినేట్‌లో చర్చించి ఎపిని చర్చలకు ఆహ్వానిస్తాం
- బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్ల కోసం జీవోలు
- ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు
- ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి





**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 20 :** ప్రస్తుత ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే.. తెలంగాణ, ఎపి ఒకరికొకరు చెప్పుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్ చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విభజన చట్టం ప్రకారం గతంలో సిఎంల స్థాయిలో చర్చలు జరిపామని, అనేక అంశాలను చర్చించామని పేర్కొన్నారు. బనకచర్లపై కూడా తమతో చర్చించి ఉంటే బాగుండేదని అన్నారు. తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దని తెలిపారు. తెలంగాణకు పైన, కింద ఉన్న

మిగతావి 2లో

## బండి సంజయ్‌కు కోర్టులో ఊరట



## యోగాతో యోగ్యత వస్తుంది

- ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్య నాయుడు
- కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు



## పోలవరంతో భద్రాచలం మునక

- రాముడు తెలంగాణలో..భూములు ఎపిలో...
- ఎపిలో కలిపిన ఐదూళ్లు వెంటనే వెనక్కి ఇచ్చేయాలి
- తెలంగాణ జాగృతి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్20:** పోలవరం నిర్మాణంతో భద్రాచలం పూర్తిగా మునిగిపోవడం ఖాయమని, అందుకే తాము పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యతిరేకించామని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అప్పట్లో తాము సుప్రీంకోర్టుకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసినా ప్రాజెక్టు ఆగలేదని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముంపుపై శుక్రవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని, పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు. పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందన్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి

మిగతావి 2లో



## ఐదు రోజుల్లో రూ.7,310.59 కోట్లు విడుదల

- ఏడెకరాల వరకు ఉన్న వారికి నిధులు జమ

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్20:** రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సాయం నిధుల జమ కొనసాగుతోంది. ఏడెకరాల వరకు ఉన్న వారికి శుక్రవారం నిధులు జమ అయ్యాయి.

మిగతావి 2లో

## కెసిఆర్ హయాంలో మరో అక్రమం

- సిఎం, మంత్రుల ఆదాయ పన్ను చెల్లింపులు
- ప్రత్యేకంగా 917 జీవో విడుదల



# ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే...

(మొదటి పేజీ తరువాయి)

ఇష్టం లేదు. వాళ్లను ప్రశ్నించేవారు ఉండకూడదని వారు కోరుకుంటున్నారు. తమతో సమానంగా ఎదగడం కూడా వారికి ఇష్టం లేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడవద్దని,హిందీలో మాట్లాడమని చెబుతుం టారని, అయితే ఆర్ఎస్ఎస్, బీజేపీలోని పిల్లల మాత్రం ఇంగ్లీషు విద్యకు వెళ్తుంటారని, దీని వెనుక కారణమేమిటని రాహుల్ ప్రశ్నించారు. ఎందుకంటే పేద పిల్లలు బోర్డ్ రూముల్లోకి ఎంటర్ కారాదని, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు రాకూడదని వారు కోరుకుంటున్నారని అన్నారు. వాళ్లు ఇంగ్లీషు స్కూళ్లకు వెళ్లి కాంటాక్టులు పెంచుకుంటారని, పేద పిల్లలకు మాత్రం తలుపులు మూసేస్తారని ఆక్షేపణ తెలిపారు.సాధికారతకు మాతృభాషతో పాటు ఇంగ్లీష్ చాలా అవసరమని, ఇంగ్లీష్ విద్య విద్యార్థులకు ఆత్మవిశ్వా సాన్ని, ఉపాధిని కల్పిస్తుందని రాహుల్ అన్నారు. దేశంలోని ప్రతి భాష ఆత్మవంటిదని, సంస్కృతి, నాలెడ్జికి ప్రతీక అని అన్నారు. భాషాభివృద్ధి జరగాలని, అదే సమయంలో ప్రతి ఒక్క పిల్లవాడికి ఇంగ్లీష్ బోధించాలని అన్నారు. అప్పుడే ప్రపంచంతో భారత్ పోటీ పడగలుగుతుందని, ప్రతి ఒక్క పిల్లవాడు సమానావకాశాలు పొందగలడని రాహుల్ స్పష్టం చేశారు. తన ఎక్స్ అకౌంట్‌లో హిందీ భాషలో రాహుల్ గాంధీ ఈ పోస్టు చేశారు. ప్రతి భారతీయ భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని, వాటిని ఆదరించాలని, అదే సమయంలో ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పాలన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఇండియాకు ఇదో మార్గమని, ఇది ప్రతి పిల్లవాడికి సమాన అవకాశం కల్పిస్తుందన్నారు.

## విశాఖ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. శనివారం విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని, అక్కడ నుంచి నౌకాదళ అతిథిగృహానికి వెళ్లి రాత్రికి అక్కడే బసచేస్తారు. 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం ఆర్కే బీచ్‌లో నిర్వహించే యోగాసనాల్లో పాల్గొంటారు. కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఉదయం 11.50 గంటలకు దిల్లీకి తిరుగు పయనమవుతారని సమాచారం.

## బండి సంజయ్‌కు కోర్టులో ఊరట



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 20:** రాష్ట్ర హైకోర్టులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు స్వల్ప ఊరట లభించింది. తనపై నమోదైన నాలుగు కేసులు కొట్టివేయాలని బండి సంజయ్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను శుక్రవారం విచారణ చేపట్టిన ధర్మాసనం తదుపరి విచారణను జూలై 14వ తేదీకి వాయిదా వేసింది. దీంతో పాటుగా కోర్టుకు హాజరు నుంచి బండి సంజయ్‌కు మినహాయింపు ఇచ్చింది.కాగా, 2021 నవంబర్ 15వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అనుమతి లేకుండా భారీ వాహనాలతో ర్యాలీ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉండగా, ఇటీవల హైకోర్టు కొట్టివేసింది. కాగా సూర్యపేట జిల్లా పెన్‌పహడ్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై నమోదయిన కేసు న్యాయస్థానం కొట్టివేసిన విషయం విధితమే. ఈక్రమంలోనే మిగిలిన కేసులు కొట్టివేయాలని హైకోర్టులో బండి సంజయ్ పిటిషన్ దాఖలు చేశారు.

## ఐదు రోజుల్లో రూ.7,310.59 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులకు పెట్టుబడి సాయం అందుతోంది. ఐదో రోజు శుక్రవారం 7 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయి. అందుకోసం ప్రభుత్వం మరో రూ.905.89 కోట్లు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేవలం ఐదు రోజుల్లో రూ.7,310.59 కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. ఇప్పటి వరకు 65.12లక్షల మంది రైతులకు రైతు భరోసా సాయం అందిందన్నారు. విస్తీర్ణంతో సంబంధం లేకుండా సాగుభూమికి సాయం అందజేస్తామని స్పష్టం చేశారు.



# బలమైన అభివృద్ధి దిశగా బీహార్ పయనం

(మొదటి పేజీ తరువాయి)

26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు. పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. 'బిహార్‌ను ఎన్డీయే అభివృద్ధి చేస్తుందనడానికి మర్హౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ. ఇప్పుడు ఆఫ్రికాలోనూ బిహార్‌కు ప్రశంసలు వస్తాయి. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు పట్టించుకోని సరన్ జిల్లాలోనే ఈ రైల్వే ప్రాజెక్టు కొనసాగుతోంది. తయారీ, ఎగుమతుల్లో ఈ జిల్లా ఇప్పుడు ప్రపంచ పటంలో స్థానం సంపాదించుకుంది. బిహార్ అభివృద్ధిని సుదీర్ఘకాలంగా 'జంగిల్ రాజ్' అడ్డుకుంది. కానీ, ఇప్పుడు బిహార్‌లో తయారైన ఇంజిన్ ఆఫ్రికన్ రైలుకు శక్తినిస్తుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్' అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. నేతల కుటుంబీకులు ధనవంతులు కాగా.. సామాన్యులు మాత్రం పేదలుగానే మిగిలిపోయారన్నారు. రానున్న రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రజాసేవ చేయకుంటే తాను ప్రశాంతంగా నిద్రపోలేనని.. రాత్రి-పగలు ప్రజల కోసమే పని చేస్తానని వ్యాఖ్యానించారు. బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ కింద 6,600 మంది లబ్ధిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై-యూ లబ్ధిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బనకచర్లపై ఏపి సిఎంతో చర్చలకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదని స్పష్టం చేశారు. కింది రాష్ట్రంగా ఎపికి హక్కులు ఉన్నాయంటున్నారు.. కానీ, అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయని గుర్తు చేశారు. 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉందని తెలిపారు. అందులో బనకచర్లపై చర్చిస్తామని అన్నారు. ఒక అడుగు ముందుకేసి తామే ఎపిని చర్చలకు పిలుస్తామని పేర్కొన్నారు.మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలని.. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలని రేవంత్ అన్నారు. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉందని.. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు అని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే అని స్పష్టం చేశారు. 2016, 2018లో ఎపి సర్కారు రెండు జివోలు ఇచ్చిందని.. జివోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చిందని అన్నారు. గోదావరి-పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగమని పేర్కొన్నారు. 86 రోజుల్లో 400 టిఎంసిలు తరలించేలా బనకచర్లను డిజైన్ చేశారని.. గోదావరిలో 968 టిఎంసిలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉందని.. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. అందుకే ఈ వివాదమని.. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిదని.. వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదని అన్నారు.

# యోగాతో యోగ్యత వస్తుంది

- ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్యనాయుడు
- కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 20 :**యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం చేసేది యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు. ప్రపంచంలోనే అద్భుత సాహసం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడారు. ఒకే భూమి? ఒకటే ఆరోగ్యం కోసం యోగ అని అనే సంకల్పంతో ఈ ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారని, విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించు కోవాలని, యోగ మార్గాన్ని అనుసరించవలసిందిగా వెంకయ్య నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వెంకయ్యనాయుడు..కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, సినీనటులు కుష్బూ, మీనాక్షి చౌదరి హాజరయ్యారు.



# కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం

- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 20:** మాజీ ఎమ్మెల్సీ, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరామని, డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కొండా మురళి పరకాల సీటుపై రేవూరి ప్రకాశ్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే సంబంధం లేని పంచాయతీ ఎన్నికలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడటం సరికాదని ఆయనకు సూచించినట్టు తెలిపారు. న్యాయస్థానంలో ఉన్న అంశంపై పొంగులేటి మాట్లాడటంపై తాను అభ్యంతరం వ్యక్తం చేసినట్టు వివరించారు. పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు మాట్లాడిన మాటలే తప్ప వేరే ఉద్దేశం కాదని పొంగులేటి చెప్పినట్లు వివరించారు. న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా తమ పరిధిలో లేని అంశాలను మాట్లాడవద్దని సూచించారు. ఇతరుల శాఖల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. విధానపరమైన అంశాల విషయంలో పార్టీపరంగా చర్చించి, మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్న అంశాలపై మాట్లాడితే ఎలాంటి అభ్యంతరం ఉండదని వివరించారు. అలా కాకుండా అంతర్గతంగా మాట్లాడుకున్న అంశాలను మీడియాతో మాట్లాడవద్దని మాత్రమే తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో తానే అభ్యర్థిని అని అజహరుద్దీన్ మాట్లాడటంలో తప్పు లేదన్న మహేశ్‌కుమార్‌గౌడ్..




గతంలో పోటీ చేసినందున తిరిగి తననే పోటీలో నిలుపుతారన్న భావనతో చెప్పి ఉంటారని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలన్న కృతనిశ్చయంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు వివరించారు.

# పోలవరంతో భద్రాచలం మునక

(మొదటి పేజీ తరువాయి)

మాన్యం వెయ్యి ఎకరాలు ఉందని, ఆ వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకు పోయిందన్నారు. దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని.. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంత మవుతోందన్నారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా మని అన్నారు. పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని కవిత అన్నారు.ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ సీఎంలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని, ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. లేదంటే ఎప్పుడైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయన్నారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. 2014లో ప్రధాని మోదీ మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆ ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నారు. లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీకి అప్పజెప్పారని... బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని విమర్శించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో మేము గళమెత్తామన్నారు. కేసీఆర్ బంద్‌కు పిలుపుని చ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసె క్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామా లయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పురుషో త్తమప ట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామపంచాయతీ లను వెనక్కి ఇవ్వాలి. 25న ప్రగతి ఎజెండా పేరిట 4 రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు.

# మరోమారు సిట్ కార్యాలయానికి ప్రభాకర్ రావు

- సుదీర్ఘంగా విచారించిన అధికారులు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 20:**ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును శుక్రవారం కూడా సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. జూబ్లీహిల్స్ పీఎస్‌లోని సిట్ కార్యాలయంలో 8 గంటలకు పైగా ప్రశ్నించారు. ఇప్పటికే ఈనెల 9, 11, 14, 19 తేదీల్లో విచారించిన సిట్ అధికారులు .. శుక్రవారం నిందితులు.. సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా ప్రశ్నించినట్టు సమాచారం. విచారణలో ప్రభాకర్‌రావు సిట్‌కు పూర్తిగా సహకరించలేదని సమాచారం. కీలకమైన ప్రశ్నలకు సమాధానాలు దాటవేసినట్టు తెలుస్తోంది. దర్యాప్తునకు ప్రభాకర్‌రావు సహకరించడం లేదని సిట్ అధికారులు కోర్టుకు తెలిపే అవకాశముంది.

# కెసిఆర్ హయాంలో మరో అక్రమం

- సిఎం, మంత్రుల ఆదాయపన్ను చెల్లింపులు
- ప్రత్యేకంగా 917 జీవో విడుదల



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 20:** బిఆర్ఎస్ హయాంలో జరిగిన మరో అక్రమం వెలుగులోకి వచ్చింది. సలహాదారులకు సంబంధించిన ఐటి చెల్లింపును ప్రభుత్వ ఖజానానుంచే చేయడం బయటపడింది. ఆనాటి సిఎం కెసిఆర్ ఆదేశాలతో ప్రత్యేక జీవో విడుదల చేశారు. ఎక్కడైనా ఉద్యోగికి ప్రభుత్వం లేదా పనిచేస్తున్న సంస్థ జీతం ఇస్తుంది. దానిపై కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను విధిస్తుంది. కానీ కేసీఆర్ గవర్న్ మెంట్ లో ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులకు జీతం ఇవ్వడంతోపాటు వారు కట్టాల్సిన ఐటీని కూడా ప్రభుత్వమే కట్టడం హాట్ టాపిక్ గా మారింది. ఇందుకోసం బీఆర్ఎస్ అధినేత, అప్పటి సీఎం కేసీఆర్ సర్కారు ఏకంగా ఓ జీవోనే జారీ చేసింది. ఆ జీవోను రహస్యంగా ఉంచడం గమనార్హం. 2016 మార్చి 25వతేదీన జీఓ ఆర్టీ నంబరు 917 ను రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీని ప్రకారం ప్రజాధనంతో సీఎం, మంత్రుల ఐటీ చెల్లింపులకు ప్రజాధనాన్ని వెచ్చిస్తూనే ఉన్నారు. నిధుల కొరతతో నీరసించినా.. సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ మాత్రం ప్రభుత్వం కడుతూనే ఉంది. 2015-16 వ సంవత్సరానికి గాను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి సలహాదారులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆదాయపు పన్ను కింద రూ.22.51లక్షలు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ చెల్లించింది. 2016వ సంవత్సరంలో అప్పటి సీఎం కేసీఆర్ ఆదాయపు పన్ను కింద రూ. 15.39 లక్షలు వెచ్చించారు.అప్పటి ప్రభుత్వ సలహాదారులు ఆర్ విద్యాసాగర్ రావు రూ.79 వేలు, ఏకే గోయల్ రూ.2.5 లక్షలు, ఎం రామ లక్ష్మణ్ కు రూ.93వేలు, బీవీ పాపారావుకు రూ.24వేలు, కేవీ రమణాచారికి రూ. రూ.27 లక్షలు, జీఆర్ రెడ్డికి రూ.75 వేలు, అప్పటి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఐటీ చెల్లింపులకు రూ. 1.6 లక్షల ప్రజాధనాన్ని రాష్ట్రప్రభుత్వం వెచ్చించింది. ఇతర రాష్ట్రాల్లో సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ చెల్లింపులు ప్రజాధనంతో చేయడం లేదు. తెలంగాణలోనే ఇది ఇంప్లిమెంట్ కావడం గమనార్హం. మంత్రుల ఐటీ చెల్లింపులు చేయరాదని హర్యానా, మధ్య ప్రదేశ్, పంజాబ్, ఛత్తీస్ ఘడ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలు నిర్ణయించాయి. దీంతో మంత్రులు, సీఎం వారి ఐటీని వారి సొంత డబ్బుతో చెల్లిస్తున్నారు. దీని వల్ల ప్రజాధనం వృథ్ధం కావడం లేదు. దీనిపై సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది

# టేక్మాల్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఘనంగా 11వ అంతర్జాతీయ దినోత్సవం






**తొలి అక్షరం/పాపన్నపేట జూన్ 20:** ఉక్కు నరాలు ఇనుప కండరాలు కలిగిన యువత దేశానికి అవసరం అన్న స్వామి వివేకానందుడి సూక్తులకు ప్రభావితుడై గజేంద్రుల నర్సింలు యోగాలో తెలంగాణ ఆదర్శ పాఠశాలలో టేక్మాల్ విద్యార్థులను రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించేలా విద్యార్థులకు శిక్షణ ఇస్తూ వారిలో శరీరక మానసిక ధృవత్వాన్ని పెంపొందిస్తూ యువకిశోరాలను తీర్చిదిద్దేందుకు నిరావధికంగా కృషి చేస్తున్నాడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో యోగ ప్రదర్శనతో అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సుంకరి సాయిలు మాట్లాడుతూ యోగా మన ప్రాచీన ఆరోగ్య విద్య ఋషులు యోగులు తమ ఆరోగ్యం కోసం కనుగొన్న మహత్తరమైన విద్యా అని యోగ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



**తొలి అక్షరం/మరిపెడ జూన్ 20:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు విద్యార్థులకు దాత లక్ష్మీ నారాయణ సహకారంతో బ్యాగులను పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీతారాంపురం సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.రామచంద్రు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పై దాతలు ఔదార్యం అభినందనీయమని అన్నారు. దాతలు స్పందించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యబోధన చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.మంగీలాల్, లింగాల మహేష్ గౌడ్,కవిత, వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి, సందీప్ కుమార్,సారిక,సిఆర్పీ జానకిరాములు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం భువనగిరి డివిజన్ అధ్యక్షులుగా జానకి రాములు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్. రి.నెం. 621/2014 భువనగిరి డివిజన్ ఎన్నికలు వైయస్సార్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె చంద్రయ్య, కంపెనీ ప్రెసిడెంట్ పి ఆనంద్ బాబు, కంపెనీ జనరల్ సెక్రెటరీ జి బీచుపల్లి, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ జె నర్సింహా, జిల్లా అధ్యక్షులు ఎమ్మార్ రవీందర్, జిల్లా కార్యదర్శి బి రాజేశ్వర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ వి మల్లేశం, జిల్లా మహిళా ప్రతినిధురాలు వై స్వరూప వీరీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. భువనగిరి డివిజన్ అధ్యక్షులుగా పి జానకి రాములు, కార్యదర్శిగా పి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జి చిన్న, వైస్ ప్రెసిడెంట్ గా కే యాదగిరి, జాయింట్ సెక్రటరీగా ఎం లింగస్వామి, ట్రెజరర్ గా ఎం లింగయ్య, మహిళా రిప్రజెంటేటివ్స్ గా వి గౌతమి మరియు పి ప్రేమలత ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా పి శివ మరియు వి నవీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.వారు సంఘం యొక్క బలోపేతం కోసం పనిచేయాలని,మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని మహనీయులు అడుగుజాడల్లో నడవాలని వారి యొక్క ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని సూచించారు.అదేవిధంగా రాజ్యాంగ ఫలాలు పొందుతున్న ఉద్యోగులు అందరూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు.

# లక్ష్మాపురంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామం శుక్రవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధుల నుండి మంజూరైన రెండు లక్షల (200000/-)పై చిలుకు రూపాయల చెక్కులను గ్రామ కాంగ్రెసు పార్టీ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రామన్నపేట శాసనసభ్యులు వేముల వీరేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డిల సహకారంతో మంజూరైన చెక్కులు బాధితులైన (1)కలిమెర మిర్యాలగూడ వెంకన్న-60000/- వేలు.(2) బజ్జూరి మహేష్ తండ్రి నరసింహా-57500/-లు.(3) కొమ్ము రేఖా తండ్రి క్రిష్ణ - 48000/-లు.(4) భీమగాని సాలయ్య-22500/-ల చెక్కులను లబ్ధిదారులకు అందించామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల నవీన్ కుమార్(పల్ల) నివాసంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ అనంత చారి, మెండే కృష్ణా, దాసరి మల్లేష్, నాలికే సంజీవ,బత్తుల శివ, దిండు శ్రావణ్, బత్తుల గిరి ముఖి,తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలి



**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 20:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ ఆర్గనైజింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పడినప్పటి నుంచి పాలన గాడి తప్పిందన్నారు. ఫుల్ టైం కమిషనర్ లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. విలీన గ్రామాలలో వీధిలైట్లు వెలగక పోవడంతో బయటకు రావాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడకుండా పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. అంతేకాకుండా దోమలు రాత్రి వేళల్లో స్వైరా విహారం చేయడం వలన కంటిమీద కునుకు లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అదేవిధంగా విష జ్వరాల బారిన పడకుండా తక్షణమే ఫాగింగ్ చేపట్టాలని, సైడ్ కాల్వల్లో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు స్పందించి సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 100 సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శాఖ మహాసభలు జూన్ 21 నుండి 29 వరకు జరుగుతాయని, జూన్ 30న మున్సిపాలిటీ కేంద్రంలో మండల మహాసభ జరుగుతుందని,ఈ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం సిపిఐ నాయకులు కాసు సాయిచరణ్, ఎస్కే ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మన్యం నిరుపేద ప్రజలకు బట్టల పంపిణీ

- విజయ వెంకటేష్‌లను అభినందించిన మన్యంలో మహా ఘనుడు నిర్వాహకులు పెద్దాడ యోహాను



**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 20:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలానికి చెందిన పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వై రామవరం మండలంలోని అనేక గ్రామాల్లో మన్యం లోని నిరుపేద ప్రజలకు విద్యార్థులకు గురువారం మన్యంలో మహా ఘనుడు ప్రోగ్రాం ద్వారా టీషర్ట్స్ చీరలు పాయింట్స్ షర్ట్స్ పంజాబీ డ్రెస్సెస్ పంపిణీ చేసి వారిని జీవనశైలిలో మార్పులకు,శుభ్రత పరిశుభ్రత,విజ్ఞానం, అనే కాన్సెప్ట్ పై అక్కడి ప్రజలకు విజ్ఞాన అభివృద్ధి చెందేలా అనేక విషయాలను నేర్పించి పిల్లలను పాఠశాలకు పంపించేలా వారిని తర్ఫీదు చేయడం జరిగింది, వర్షాకాలం సమయంలో కలరా మసూచి లాంటి విషపు రోగాల నుండి దూరంగా ఉండాలంటే,శుభ్రత పాటించాలని కాచి వడపోసిన నీళ్లను త్రాగాలని అనేక విషయాలపై వారికి అవగాహన కల్పిస్తూ, జ్యోతి మామిడి చింతే కర్రపాలెం మర్రికోట జాజిగడ్డ కాకి మామిడి గ్రామాలను పర్యటించామని పిడిఎస్ఎస్ సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శిలు బనిశెట్టి విజయ వెంకటేష్ తెలుపుతూ రానున్న రోజులలో దేవుడి దయ ప్రజల దీవెనలు ఉంటే ప్రపంచమంతా నిరుపేదలకు సహాయం చేస్తామని,చీకట్లో ఉన్న ప్రజలను వెలుగులోకి నడిపిస్తామని,శుభ్రత పరిశుభ్రతపై, అనేక విషయాలపై అవగాహన కల్పిస్తామని వారు తెలిపారు, పెద్దడ యోహాను, మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా మాతో సహకరిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నా వీరి సేవలను దేవుడు దీవించాలని కోరుతూ అభినందించారు, ఈ కార్యక్రమంలో బాల యేసు శైలేష్, స్టాన్ లీ, రాజగోపాల్, సతీష్, యోహాను, దివ్యజాన్, శ్రీజ,జాన్,జ్యోతి, దొబోర, తదితరులు పాల్గొన్నారు

# అమెరికా నుండి తిరిగి స్వదేశానికి వచ్చేస్తున్న ఉమ్మడి నల్గొండ జిల్లా తాజామాజీ పశు గణఅభివృద్ధి సంస్థ చైర్మన్ మోతే పిచ్చిరెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 20:** ఉమ్మడి నల్గొండ జిల్లా తాజా మాజీ పశు గణాభివృద్ధిసంస్థ చైర్మన్ మోతే పిచ్చి రెడ్డి వారి సతీమణి నార్మక్స్ డైరెక్టర్ మోతే పూలమ్మ అగ్రరాజ్యమైన అమెరికా వెళ్లి 100 రోజులు అక్కడ గడిపి ఆయా రాష్ట్రాల్లో ఉన్న ముఖ్య నగరాలను సందర్శించి 100 రోజులు తరువాత మంచి ఆయురారోగ్యాలతో స్వదేశానికి తిరిగి వస్తున్న శుభ సందర్భంగా వారికి కూరెళ్ళ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు భాష బోయిన సత్యనారాయణ, ఘనగాని శ్రీనివాసులు, ఆత్మకూరు తాజామాజీ వైస్ ఎంపీపీ భాష బోయిన పద్మ పాపయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి మౌలానా, ఇరుకుల శ్రీనివాస్ గుప్తా, సుదగాని లక్ష్మయ్య, కూరెల్ల రమేష్, భాష బోయిన వెంకటయ్య, బెజ్జంకి భిక్షం, సోమనబోయిన సత్తయ్య, కురెల్ల రవి ,భాషబోయిన లింగం, గడ్డం నరేష్, నర్రాముల గణేష్ , ఉప్పల నరసింహ, నార్కట్పల్లి సహదేవ్, భాష బోయిన నవీన్, నర్రాముల నరసయ్య, కప్పల నరసయ్య జంజీరాల సోమయ్య, మేడబోయిన రవి,మరియు ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ కూరెళ్ళ గ్రామ శాఖ తరపున వారిని సాదరంగా స్వదేశానికి స్వాగతిస్తున్నాం అని తెలిపారు.



# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి




**తొలి అక్షరం/పాపన్నపేట జూన్ 20:** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఏఎంవీఐ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రైవేటు పాఠశాలల బస్సులను తనిఖీ చేశారు.నార్సింగి, పాపన్నపేటలో కలిపి మొత్తం ఐదు బస్సులను తనిఖీ చేసి బస్సుల ధ్రువపత్రాలను పరిశీలించారు.నిబంధనల ప్రకారం అన్ని పత్రాలను సరిగా ఉంచుకోవాలన్నారు. డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

# వన దుర్గమాతను దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే




**తొలి అక్షరం/పాపన్నపేట జూన్ 20:** ఏడుపాయల వన దుర్గ భవానీ మాతను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు ఆమెకు ఆలయ మర్యాదలు ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించగా పూజారులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలతోపాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన బాల్యమిత్రుడు గుర్రం బిక్షపతి ఇటీవల గుండెపోటుతో స్వర్గస్తులయ్యారు. తన కుటుంబానికి అండగా మేమున్నామంటూ జడ్పీహెచ్ఎస్ చందుపట్లలో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన చందుపట్ల, బండ సోమవారం, వీరవెల్లి ,గౌస్ నగర్, చీమల కొండూరు గ్రామాలకు చెందిన బాల్యమిత్రులు తన కుటుంబాన్ని పరామర్శించి కుమార్తెల పేరు మీద సుకన్య సమృద్ధి యోజన అకౌంట్లో 56వేల రూపాయలను డిపాజిట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో,నరసింహ ,బాలేశ్వర్, గౌరారెడ్డి ,దానయ్య, ఎల్లేశం పాల్గొన్నారు.

# 4 కేజీల కణితిని తొలిగించిన నిర్మల ఆసుపత్రి వైద్యులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని నిర్మల ఆసుపత్రిలో జమీలపేట గ్రామానికి చెందిన రాణి అనే మహిళకు 4 కేజీల కణితిని డాక్టర్ ప్రశాంత్ కుమార్ ,డాక్టర్ మధు కుమార్, డాక్టర్ ఆర్.దివిజ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స చేసి కణితిని తొలిగించారు. ఆపరేషన్ అనంతరం రాణి కుటుంబ సభ్యులు నిర్మల హాస్పిటల్ వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు .

# వీరేశం కుమార్తె పుట్టినరోజు వేడుకలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గుండ్లపల్లి గ్రామం నివాసీ వీరేశం కుమార్తె పుట్టినరోజు వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , మాజీ డిసిసిబి చైర్మన్, మాజీ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## రామన్నపేట రైతువేదికలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్20:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం శుక్రవారం రోజున జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశానుసారం రావన్నపేట రైతు వేదికలోని అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ లో రైతులకు ఫర్టిలైజర్ షాప్లలోగాని మన గోమర్ సెంటర్లోగాని పత్తి విత్తనాలు కంది విత్తనాలు మందులు గాని ఇతర ఏ మందులైన తీసుకున్నట్లయితే తప్పనిసరిగా రైతులు బిల్లులు తీసుకోవాలని మీకు న్యాయం చేయడము జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ మీకోసం పనిచేస్తుందని మీకు ఉచిత న్యాయ సలహాలు సూచనలు అందించడంలో మేము ముందు ఉంటామని శుక్రవారం రోజున పదిమంది రైతులు హాజరైన సందర్భంగా వారికి అవగాహన కలిపించడం జరిగింది అని ప్యారా లీగల్ వాలంటీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాస్ రావు,రైతులు పాల్గొన్నారు.

## కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డిని కలిసిన మంగ శ్రీనివాస్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 20:** యాదాద్రి ఆత్మకూరు (ఎం) మండలం సింగారం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగ శ్రీనివాస్. ఈ సందర్భంగా మంగ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం) మండల ప్రజలు ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందజేస్తూ నిరుపేదలకు అండగా ఉంటున్నందుకు వారికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆప్యాయత ఆత్మీయత అంతా ఒక బూటకం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్20:** మనిషి జీవితానికి మంచి అద్దం పట్టిన కవిత.ఎవడు చుట్టం!!! ఎవడు పక్కం!!!ఎవడికి వాడే స్వార్ధం!!! అప్యాయత.... ఆత్మీయత అంతా ఒక బూటకం!!!! అవసరానికో మాటఅది నెరవేరడంతో టాటాధనం ఉంటే లేదు గుణంగుణం ఉంటే లేదు ధనం ఆప్తుడెవ్వడు? ఆత్మీయుడెవ్వడు?నింద వేయని బంధువెవ్వడు కష్టమొచ్చినా... నష్టమొచ్చిననీ వెంట నిలిచేదొక్కడేవాడే నీ "నీడ"....!!నేటి సమాజంలో ఇదే కదా వాస్తవం....

## హైదరాబాద్ నాగోల్ శుభం గార్డెన్లో జరిగిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన సభ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 20:** హైదరాబాద్ నాగోల్ శుభం గార్డెన్లో జరిగిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు అనంతల ఎల్లారెడ్డి, ఎర్ర వీరయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నరసింహ, మచ్చ ఉపేందర్ ,లోడా ధనంజయ, సింగారం రమేష్, సింగం కర్ణాకర్ ,మహిళా నాయకురాలు పద్మ ,రజిత, నాగరాణి,తదితరులు పాల్గొన్నారు.

## మహిళ స్వయం స్వయక సంఘాలకు అవగాహన సదస్సు

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 20:** ఆయిల్ పామ్, ఉద్యానవన పంటలపై మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జినుగు.మరియాన్న,



## టీజేయూ మండల కార్యాలయాన్ని ప్రారంభించిన టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల కార్యాలయాన్ని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా చేతుల మీదుగా శుక్రవారం రోజున ప్రారంభించారు . ఈ సందర్భంగా మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి జర్నలిస్ట్ కి అండగా ఉంటామని అన్నారు . వర్కింగ్ జర్నలిస్టుల అందరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని , వర్కింగ్ జర్నలిస్టులకి వయసుతో సంబంధం లేకుండా నెలకి 10 వేల రూపాయలు ఫించన్ సౌకర్యం కల్పించాలని , హెల్త్ కార్డులు , ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ రాష్ట్ర నాయకులు సుక్క అశోక్ , టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టీ జే యూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ గౌడ్ , టీ జే యూ జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత గౌడ్ , జిల్లా నాయకులు నజీర్ ఖాన్ , పగడాల అంబాదాస్ , పోచం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 20:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన పరకాల రమేశ్ తండ్రి లింగయ్య, మాద నర్సయ్య, ఎండీ జానీమియా, కోరే శివలింగం తండ్రి అయ్యాలంలకు సీఎం సహాయ నిధి చెక్కులను శుక్రవారం రోజు ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆలేరులోని వైఎస్ఎన్ గార్డెన్సులో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,నాయకులు కందడి అనంతరెడ్డి, కట్టేకొల హన్మంత్ గౌడ్,మర్యాల వెంకటేశ్వర్లు,తండ శ్రీశైలం గౌడ్,భాషబోయిన పాపయ్య యాదవ్, ఎద్దు వెంకన్న, దొంతరబోయిన భాస్కర్, రంగ పరుశరాములు గౌడ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేను నోరు విప్పితే మీరు రోడ్ల మీద తిరుగలేరు తస్మాత్ జాగ్రత్త

- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నేను నోరు విప్పితే మీరు రోడ్ల మీద తిరుగలేరు తస్మాత్ జాగ్రత్త. మీ వ్యక్తిగత జీవితాలపై నేను నోరు విప్పితే వందసార్లు ఉరేసుకుంటరని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మండిపడ్డారు.గత పదేళ్లుగా మీరు చేయని అభివృద్ధి 18 నెలల్లో నేను చేస్తుంటే చూసి ఓర్వలేక కండ్లల్లో నిప్పులు పోసుకుంటూ, కళ్ళలో జిల్లేడు పాలు పోసుకుంటు తనపై వ్యక్తిగత చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పాలేర్లతో ప్రెస్ మీట్ లు పెట్టిస్తు తనపై వ్యక్తి గత ఆరోపణలు చేయిస్తున్నారని నేను మీ వ్యక్తిగత జీవితాలపై నోరు విప్పితే 100 సార్లు ఉరేసుకుంటారని శవాలపై రాజకీయాలు చేయవద్దని, వ్యక్తి గత జీవితంలోకి వెళ్లొద్దని అన్నారు. అవసరం ఉంటే రాజకీయంగా ఎదుర్కొవాలని బీర్ల అయిలయ్య హెచ్చరించారు.

## అభివృద్ధి పనుల్లో జాప్యం జరగొద్దు, సమన్వయంతో పని చేయండి...

- ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 20:** షాద్ నగర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా వర్షాకాలం దృష్ట్యా సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా జరుగుతున్న చెరువుల పునరుద్ధరణ పనుల వేగం పెంచి త్వరగా పూర్తి అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. బిటి రోడ్డు నిర్మాణ పనులకు అవసరమయ్యే మట్టిని సమీప ప్రాంతాల నుంచి తీసుకోవడానికి అనుమతించాలని కోరారు. అభివృద్ధి పనుల్లో జ్యాప్యం నివారించాలని కోరారు. అంచు కుంటకు మరుగు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఈ మధుసూదన్ రెడ్డి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు గౌడ ముద్దుబిడ్డ పల్లె శ్రీనివాస్ గౌడ్‌కు ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూన్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్లో ఆలేరు ప్రాంతానికి చెందిన గౌడ సామాజిక ముద్దుబిడ్డ అయినా పల్లె శ్రీనివాస్ గౌడ్ కు రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చోటు కల్పించినందుకు శ్రీనివాస్ గౌడ్ ను ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు, పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పల్లె శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజృంభిస్తుందని ఆయన అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య నాయకత్వంలో ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. నాకు రాష్ట్ర కమిటీలో ప్రధాన కార్యదర్శిగా ప్రకటించినందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గుప్తా, బాబా, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్లాంట్స్ గివింగ్ డే

- జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఫలాలు, నీడ ఇచ్చే మొక్కలు పంపిణీ కార్యక్రమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో శుక్రవారం రోజు ప్లాంట్స్ గివింగ్ డే సందర్భంగా విద్యార్థులకి ఫలాలు, నీడ ఇచ్చే మొక్కలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపిడిఓ డి.జితేందర్ రెడ్డి, మండల విద్యాధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జి.స్వామి రాజ్ సమక్షంలో పార లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకి ఎంపిడిఓ, విద్యాధికారి, తదితరుల చేతుల మీదుగా మొక్కల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సూపరిండెంట్ నిరంజన్ అలీ, ఉపాధి హామీ ఏపిఓ పరుషరాములు, ఇంజనీర్ బి.విక్రమ్, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, లీగల్ సెల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్ధిని, విద్యార్డులు, గ్రామ పంచాయితీ సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలి: హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న..




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 20:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రజా హృదయం స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న టౌన్ సిఐ బాధ్యతలు తీసుకున్న గట్ల మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి వారికి కుండీలో పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ,అడుగంటి పోతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని దీని కోసం అందరు మొక్కలు నాటి వాటిని సంరక్షించి వృక్షాలుగా చేసినట్లు అయితే వర్షాలు సకాలంలో కురుస్తాయని అన్నారు. అలాగే ప్రతి ఇంటిలో రెండు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని తెలిపారు. ఇలా చెయ్యడం వల్ల భూగర్భ జలాలల్లో సమృద్ధిగా నీరు అధికంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై విజయ్ కుమార్. విలేకర్లు పాల్గొన్నారు.

## కెసిఆర్ నియంత పాలన వల్లనే వామపక్ష ఉద్యమకారులపై అక్రమ కేసులు

- ఆర్టీసీ పోరాట కేసులో భాగంగా శుక్రవారం కోర్టుకు హాజరైన నేతలు, ఆర్టీసీ కార్మికులు..
- అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి: బి విజయ సారథి, సాదుల శ్రీనివాస్ డిమాండ్..




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 20:** నాడు ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని 50 రోజుల పాటు సమ్మె చేస్తున్న కాలంలో ఆర్టీసీ కార్మికులు, వామపక్ష ఉద్యమకారులపై పెట్టిన కేసులో భాగంగా శుక్రవారం సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్, సమ్మెట రాజమౌళి ఆర్టీసీ కార్మికులు నాగయ్య, రమాదేవి హాజరైనారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ నాడు కెసిఆర్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాచరిక పోకడలతో అక్రమంగా ఉద్యమకారులపై కేసులు పెట్టారన్నారు. 50 రోజుల పాటు శాంతియుతంగా తమ న్యాయమైన సమస్యల కోసం పోరాటం చేస్తున్న ఆర్టీసీ కార్మికులను ముప్పతిప్పలు పెట్టి వారి మరణాలకు కారణమైనాడు కేసీఆర్ అన్నాడు. కేసిఆర్ నియంత పోకడల వల్ల అనేకమంది కార్మికులు ఉద్యమంలో మరణించి లాటి దెబ్బలు తిని జేలపాలై కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వారికి మద్దతుగా పోరాటం చేసిన వామపక్ష పార్టీల నేతలు కార్యకర్తలు కూడా నేటికీ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాటి ఉద్యమకారుల ఉసురుతాకి కేసీఆర్ తన అధికారాన్ని కోల్పోయాడన్నారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి ఉద్యమకారులకు న్యాయం చేయాలని అన్నారు.

# రైతు భరోసా పథకం

- జిల్లాలో 1 లక్ష, 93 వేల 851 మంది రైతులకు నిధుల మంజూరు.
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 20:** శుక్రవారం కలెక్టరేట్లో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడిఏలు శ్రీనివాసరావు, మురళిలతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు,ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో రైతులకు రైతు భరోస పథకం క్రింద 2025 వానాకాలం సీజనుకు గాను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు అనగా తేది 20.06.2025 రోజు వరకు అందించిన పెట్టుబడి సహాయం ఎకరానికి 6000/- చొప్పున . 202.49 కోట్లు, 1,93, 851 మంది రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. దీనిలో 22108 మంది ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకు 30.24 కోట్లు రూపాయలు పెట్టుబడి సహాయం అందించడం జరిగింది. ప్రభుత్వం అందించిన పెట్టుబడి సహాయం రైతులకు సకాలంలో ఎరువులు,విత్తనాలు, పురుగు మందులు, కలుపు మందులు కొనుగోలుకు సక్రమంగా వినియోగించుకోవడానికి అందించడం జరిగిందన్నారు,

## మీ నమ్మకాన్ని వమ్ము చేయను.. మనందరి సంక్షేమం కోసమే పాటుపడతా...

- దస్తావేజు లేఖరుల సంఘం ప్రధాన కార్యదర్శిగా జి. అభినవ్
- నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు... జి. అభినవ్



**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 20:** మీ నమ్మకాన్ని వమ్ము చేయను... మనందరి సంక్షేమం కోసమే పాటుపడతానని దస్తావేజు లేఖరుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జి అభినవ్ అన్నారు. హోరాహోరీగా సాగిన పోరులో విజయం వరించడంతో దీప డాక్యుమెంటేషన్ యజమాని జి. అభినవ్ తన సమీప ప్రత్యర్థి పై దస్తావేజు లేఖరుల సంఘం ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించాడు. మొట్టమొదటిసారిగా దస్తావేజు లేఖరుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల సంఘం ప్రధాన కార్యదర్శి జి. అభినవ్ మాట్లాడుతూ తనపై పూర్తి నమ్మకం ఉంచి ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ తన పదవిని సంపూర్ణంగా దస్తావేజు లేఖరుల సంఘం అభ్యున్నతికే వినియోగిస్తానని, పక్షపాత వైఖరి లేకుండా దస్తావేజురు లేఖరుల సంక్షేమానికే పాటుపడతానని, అందరి సంక్షేమమే తన సంక్షేమంగా భావిస్తానని, ఎవ్వరికి ఇలాంటి సమస్య ఉన్న సమస్య తీరే వరకు వెంటుంటానని, నూతనంగా ఎన్నికైన ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో దస్తావేజు లేఖరుల సమస్యల పరిష్కారం దిశగా పని చేస్తానని, తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశాడు.

## చేనేత సహకార సంఘాలకు ఉన్న క్యాష్ క్రెడిట్‌ను మాఫీ చేయాలి...





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 20:** చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ ను మాఫీ చేసి నూతన క్యాష్ క్రెడిట్ లు మంజూరు ఇప్పించి చేనేత సహకార సంఘాలను బ్రతికించాలని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, టి ఎస్ డి డి సి చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ను వారి నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది.... ఈ సందర్భంగా చేనేత రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ, సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు అప్పం రామేశ్వరం, చౌటుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, నకిరేకల్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరి లక్ష్మీ నరసయ్య, మోత్కూరు చేనేత సహకార సంఘం అధ్యక్షులు జల్ది రాములు చేనేత సమస్యలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేనేత సహకార సంఘాలకు ఉన్న క్యాష్ క్రెడిట్ కేవలం 50 కోట్ల రూపాయల లోపు మాత్రమేనని ఈ క్యాష్ క్రెడిట్ లు మాఫీ చేసి నూతన క్యాష్ క్రెడిట్ లు మంజూరు చేపిస్తే చేనేత సహకార సంఘాలు మరల పునర్ వైభవం చెందుతాయని చేనేత కార్మికులకు పని కల్పించే అవకాశం దొరుకుతుందని అన్నారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి టీఎస్ డి డి సి చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా క్యాష్ క్రెడిట్ మాఫీ చేయించి నూతన క్యాష్ క్రెడిట్ లు మంజూరు ఇప్పించి చేనేత సహకార సంఘాల పునర్ వైభవానికి కృషి చేస్తామని అన్నారు.

## యాదగిరిగుట్ట, స్వర్ణగిరి, భద్రకాళి ఆలయ యాత్రకు ప్రత్యేక బస్సు సౌకర్యం

**- జూన్ 27న హుజురాబాద్ డిపో నుండి ప్రారంభం**



**తొలి అక్షరం/హుజురాబాద్,జూన్20:** హుజురాబాద్ ఆర్టీసీ డిపో ప్రయాణికుల కోసం శుభవార్త తెలిపింది. ఈ నెల 27వ తేదీన యాదగిరిగుట్ట, స్వర్ణగిరి, మరియు భద్రకాళి ఆలయాలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. ఈ యాత్ర హుజురాబాద్ డిపో నుండి ఉదయం 4:00 గంటలకు ప్రారంభమై, అదే రోజు సాయంత్రం 5:00 గంటలకు హుజు రాబాద్‌కు తిరిగి చేరుకుంటుంది.ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రవీంద్రనాథ్ కోరారు. ఈ ప్రత్యేక బస్సులో పెద్దలకు ఛార్జీ రూ. 1000/-, కాగా, పిల్లలకు లిరూ. 600/-లిగా నిర్ణయించబడింది. యాత్ర లో నీరు, అల్పాహారం సౌకర్యం కూడా కల్పించబడు తుంది. ముందస్తు బుకింగ్ కోసం ప్రయాణికులు ఈ క్రింది ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు: 9959225924, 9704833 971, 9247159535, 9441404841.ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

## ఆసుపత్రులలో సేవలకు సంబందించిన వివరాలను పొందుపరచాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 20:** శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను,ఆసుపత్రులలో పనిచెయు డాక్టర్ ల వివరాలు కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, పనిచేయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో ప్రదర్శించాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లయితే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడధని ఆయన హెచ్చరించారు. అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు.ఈ తనికీలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి, కొప్పు ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ లు అనిల్ కుమార్,రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గిరిజన తండాల అభివృద్దే ప్రధాన ధ్యేయం

- ఫకీర తండాలో తాగునీటి ప్లాంట్ ప్రారంభం
- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ నిరంతరం కృషి
- రూ. 40 లక్షల వ్యయంతో తండ అభివృద్ధికి కృషి
- సంస్థ సీనియర్ మేనేజర్ మెరుగు భరత్‌ను అభినందిస్తున్న తండావాసులు



**తొలి అక్షరం/నర్సింహులపేట జూన్ 20:** గ్రామస్తుల తాగునీటి అవసరాల కోసం నూతన (ఆర్వో) తాగునీటి ప్లాంట్‌లను ఏర్పాటు చేశామని యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ (ఎన్జీవో) సీనియర్ మేనేజర్ భరత్ మేరుగు అన్నారు. శుక్రవారం నర్సింహులపేట మండలంలోని ఫకీర తండా గ్రామంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సీనియర్ మేనేజర్ భరత్ మేరుగు ఆధ్వర్యంలో నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి ఆయన మాట్లాడారు. విద్య, ఆరోగ్యం, మంచినీటి అందించడమే సంస్థ ప్రధాన ధ్యేయమని ఆయన తెలిపారు. ఇటీవల మార్చి నెలలో నర్సింహులపేట మండలం పకీర తండ గ్రామంలో 29 మంది నిరుపేద కుటుంబాలకు వంట సామాన్లు, కుట్టుమిషన్లు, పాత ఇండ్లు పునర్నిర్మాణం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే నూతన ఆర్వో వాటర్ ప్లాంట్ ను తండావాసులు సురక్షితమైన త్రాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అందులో భాగంగానే ఆరు కుటుంబాలకు వ్యక్తిగత ఇండ్లు, సుమారు పకీర తండా గ్రామానికి రూ. 40 లక్షల వ్యయంతో సంస్థ ఆధ్వర్యంలో కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. విపత్కర పరిస్థితిలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో అనేక కుటుంబాలను ఆదుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కిన్నెర యాకయ్య, సంస్థ మేనేజర్ రాములు, రామలింగారెడ్డి, సతీష్, ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్, పకీర తండా మాజీ సర్పంచ్ భూక్యా శంకర్, నాయకులు లావుడియా ఉదయ్, చందులాల్, గూగుల్ రెడ్డి, భూక్యా లాలు నాయక్, వీరన్న, రవి, పాల్గొన్నారు.

## నిట్ ఫలితాల్లో పాలకుర్తి విద్యార్థిని ప్రతిభా ప్రదర్శన

- రమ్యశ్రీకి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి ఘన సత్కారం..



**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 20:** పాలకుర్తి నియోజకవర్గానికి అవుతాపురం గ్రామం చెందిన విద్యార్థిని గద్దల రమ్యశ్రీ జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో మెరుగైన ఫలితాలను సాధించి తన ప్రతిభను నిరూపించింది. పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామానికి చెందిన గద్దల రాణి - మలేశం దంపతుల కుమార్తె అయిన రమ్యశ్రీ, మొత్తం 720 మార్కులకు గాను 435 మార్కులు సాధించి జాతీయస్థాయిలో 1,45,996వ ర్యాంకు, ఎస్సీ కేటగిరీలో 6,917వ ర్యాంకు సాధించడం గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా ఆమె విజయాన్ని గుర్తించి, పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి వ్యక్తిగతంగా రమ్యశ్రీని తమ కార్యాలయానికి పిలిపించుకుని శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.రమ్యశ్రీ వంటి ప్రతిభావంతులే పాలకుర్తి భవిష్యత్తు. గ్రామీణ ప్రాంతంలో ఎదిగిన విద్యార్థిని జాతీయస్థాయిలో మెరిసి మంచి ర్యాంకు సాధించడం గర్వించదగ్గ విషయం. ఆమెకు మా పూర్తి మద్దతు ఉంటుంది. ఏదైనా సాదించాలనుకునే అనే లక్ష్యంతో ముందుకెళ్లే విద్యార్థులకు అన్ని విధాలా తోడుగా ఉండేందుకు సిద్ధంగా ఉన్నాం అని పేర్కొన్నారు.టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హన్మాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.రమ్యశ్రీ సాధించిన విజయం కేవలం ఆమె కుటుంబానికి కాదు, మా నియోజకవర్గం మొత్తానికి గర్వకారణం. ప్రభుత్వ పాఠశాలల నుంచే ఎన్నో మెరిసే నక్షత్రాలు వెలుగుతున్నాయి. రమ్యశ్రీ సాధించిన విజయాన్ని మరెన్నో విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి..ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు నాయకుల పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. రమ్యశ్రీ ఆశయాన్ని నెరవేర్చే దిశగా తాను కృషి చేస్తానని తెలిపారు..ఈ కార్యక్రమం లొ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు



## మృతుడి కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ

**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్20:** మండలంలోని రామన్నగూడెం గ్రామంలో మేకల సరిత ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ్రెడ్డి విజయ ఎల్లారెడ్డి, కొత్త నరసింహారెడ్డి, తోకల వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ బేత మల్ల వెంకన్న, మేక వెంకట్ రెడ్డి, దేశపాక రవి, పొదీల మల్లయ్య, యాకుబ్ జానీ, ఉప్పుల శ్రీను,గోడిశాల వెంకన్న, వెంకన్న శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ నీర్నంల బోయిని ఆనంద్



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 20:**రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందినబోయిని రమాదేవి రామచంద్రం కుమార్తె కుమారుడి నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి గ్రామం మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్ హాజరై చిన్నారులను ఆశీర్వదించినాడు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ఆవుల శేఖర్ ఆవుల యాదగిరి చిప్పలపల్లి రవీంద్రబాబు రేవణాల సత్యనారాయణసుర్వి. సతీష్ ఆవుల శ్రీధర్‌బొల్లం రాజు మానుపాటి మల్లేశం నాగటి ఉపేందర్‌జడల శాంతి కుమార్‌సుర్వి. నవీన్ తదితరులు పాల్గొన్నారు

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పోచంపల్లిలో పర్యటించి శివారెడ్డి గూడెం గ్రామంలో 34లక్షల రూపాయలతో ఇంద్రియాల గ్రామంలో 55లక్షల రూపాయలతో పెద్దరావులపల్లి గ్రామంలో 60లక్షల రూపాయలతో కప్రాయిపల్లి గ్రామంలో 60లక్షల రూపాయలతో జూలూరు గ్రామంలో 90లక్షల రూపాయలతో హెచ్ఎండీఏ నిధులతో మంజూరైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం రోజున శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు,రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శాలువా కప్పి కేక్ కట్ చేయించి ఘనంగా జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోటి కాంతుల చిరునవ్వులతో భగవంతుడు నీకు నిండు నూరేళ్లు ప్రసాదించాలని ఇలాంటి పుట్టినరోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని బిఆర్ఎస్ కార్యకర్తలు అన్నారు.





# పోలవరం తెలంగాణపై జల ఖడ్గం

● ఆంధ్ర ప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలి ● ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలి ● అర్చన సేనాపతి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా మాజీ కన్వీనర్

● ఎండి ముస్తఫా తెలంగాణ జాగృతి షాద్ నగర్ నియోజకవర్గం మాజీ కన్వీనర్

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 20:** ఈరోజు హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పోలవరం తెలంగాణ పై జల ఖడ్గం శ్రీమతి గౌరవనీయులు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్క ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ లో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఐదు గ్రామాలను వెనుక తీసుకొచ్చేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని. పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు లావణ్య, స్వప్న, బాలాజీ ఉదయ్, శీను నాయక్, రమేష్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం - 2025

● అంతర్జాతీయ యోగా డేకు కౌంట్‌డౌన్

● ఎల్బీస్టేడియంలో యోగాసనాలు

● వేలాది సంఖ్యలో తరలివచ్చిన జనం

● కౌంట్‌డౌన్ కార్యక్రమానికి వచ్చిన సినీ సెలబ్రెటీలు

● యోగ కార్యక్రమంలో పాల్గొనడానికి ఎల్బీ స్టేడియంకు బయలుదేరిన షాద్ నగర్ పతంజలి యోగ సభ్యులు



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 20:** అంతర్జాతీయ యోగా దినోత్సవం – 2025 ఈ రోజు, కేంద్ర మంత్రివర్యులు శ్రీ కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 11వ అంతర్జాతీయ యోగా కార్యక్రమానికి ఎల్బీ స్టేడియం కు వేలాది మంది తరలివచ్చారు, ఈ కార్యక్రమంలో అనేకమంది సినీ సెలబ్రిటీలు కూడా పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలోని పతాంజలి యోగ కేంద్రం నుంచి 120 మంది యోగాభ్యాసకులు యోగా కార్యక్రమంలో పాల్గొనడానికి హైదరాబాద్ ఎల్బీ స్టేడియమ్ వైపు పయనమయ్యారు. ఈ మహోత్సవ యోగా కార్యక్రమం దేశ వ్యాప్తంగా ఆరోగ్య చైతన్యానికి నిదర్శనంగా నిలుస్తోందని, షాద్ నగర్ నుండి బయలుదేరిన యోగ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరు ఆరోగ్యంగా ఉండండి, సమాజానికి మానసిక, శారీరక శాంతిని ప్రసాదించండని పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ కోరారు.

# ఎంపీ కావ్యను కలిసిన సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్

**తొలి అక్షరం/హనుమకొండ జూన్20:** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మర్యాదపూర్వకంగా కలసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ సేవాదళ్ ను విస్తృతపరచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకెళ్లాలని బొచ్చు చందర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నాల గోనాద్, హనుమకొండ నియోజవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పరకాల ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్పెక్టర్ పి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిష్టయ్య, కొక్కిరాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# మీరే చక్కగా చదవండి.. భవితవ్యం వైపు ఎదగండి..

● మీ కోసమే కళాశాల భవనం నిర్మాణం..

● మీ ఫలితాలతోనే నా సహకారానికి సార్థకత..

● ఇంటర్మీడియట్ విద్యార్థులతో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

● అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం..

● అందరు విద్యార్థులకు నోటు బుక్కుల పంపిణీ







**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 20:** భారత వనికి మీరే ప్రాణాలు.. మీరు అనుకుంటే సాధించగలరు అద్భుతమైన ఫలితాలు.. చక్కగా చదవండి.. భవితవ్యం వైపు ఎదగండి.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించిన ఆయన విద్యార్థులందరికీ నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు బాగా చదివి ఉన్నతికి ఎదగాలని ఉద్దేశంతోనే విరాళాలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని అత్యధునిక వసతులతో నిర్మించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల నుంచి తరలివచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మధ్యాహ్న భోజన వసతిని ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చిన సహకరించేందుకు తాను సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ప్రభుత్వం కూడా విద్యార్థులను ప్రోత్సహించే దిశగా విద్యారంగాన్ని దినదినాభివృద్ధి చేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కొందుర్గులో ఏకీకృత పాఠశాల వంటి కార్యక్రమాల ద్వారా విద్యాభివృద్ధి పురోగతివైపు నడుస్తుందన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, ఇబ్రహీం, ముబారక్, మంగులాల్ నాయక్, మానపాటి ప్రదీప్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ విద్యార్థులు భేష్..ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఈసారి ఎప్పుడూ లేనంతగా మంచి ఫలితాలు రాగా వీరిలో పదిమంది విద్యార్థులు ప్రైవేటుకు ధీటుగా 90 శాతానికి పైగా మార్కులను సాధించి భేష్ అనిపించారు. ఆయా విద్యార్థులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా సత్కరించారు. బైపిసి విద్యార్థి ఆయేషా బేగం 430/440 మార్కులతో 98 శాతం గ్రేడ్ సాధించగా, ఎంపీసీ విద్యార్థి శ్రావణి 452/470 మార్కులతో 96% గ్రేడ్ సాధించింది. ఇక హెచ్ ఈసీ విద్యార్థి శిరీష 477/500తో 95%, సీఈసీ విద్యార్థి శివరామకృష్ణ 468/500తో 94 శాతం, సీసీ విద్యార్థి రహాని పర్వీన్ 458/500 మార్కులతో 92 శాతం ఫలితాలను సాధించారు. ఇక ఒకేషనల్ కోర్సులకు చెందిన విద్యార్థులలో మానస 493/500 99 శాతం, నికిత 480/500 96%, శృతి 475/500 95%, శైలజ 471/500 తో 94%, రజిత 467/500 తో 93% మార్కులను సాధించారు. వీరందరిని ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే ఇదే విధంగా భవిష్యత్తు వైపు మేధస్సుతో అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ ప్రముఖులు సయ్యద్ సాదిక్, మహమ్మద్ ఇబ్రహీం, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, జాజాల చంద్రశేఖర్, రాయికల్ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మంగులాల్ నాయక్, కేశంపేట మండల నాయకులు శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్, మానపాటి ప్రదీప్ కుమార్, కళాశాల లెక్చరర్లు జ్ఞానేశ్వరరావు, ఉమారాణి తిరుపతి శ్రీదేవి అరుంధతి జ్యోతి కిరణ్ రెడ్డి రాఘవేందర్ మల్లేశం రాంజీ భాస్కర్ గౌడ్ కిషోర్ కుమార్ శ్వేత చిరంజీవి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# రామరాజ్యం నరేంద్రమోదీ పరిపాలన "రాక్షస రాజ్యం కాంగ్రెస్ పరిపాలన

● 11 ఏళ్ల పాలనలో అలుపెరుగని ప్రధాని" అవినీతి లేని పాలన ● అందే బాబయ్య"బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ● అంబేద్కర్ పేరు ఎత్తే అర్హత ఏ పార్టీకి లేదు" ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి ● అంబేద్కర్‌ను అడుగడుగున అవమానించింది కాంగ్రెస్ పార్టీ ● అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రధాని మోదీ పరిపాలన ● ఎంకనోళ్ల వెంకటేష్ " బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 20:** నరేంద్రమోదీ ప్రధానిగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేసే విధంగా బీజేపీ పార్టీ రూపొందిన కార్యాశాల లో బాగంగా ఈ రోజు ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో, బీజేపీ మండల అద్యక్షులు పిట్టల సురేష్ అధ్యక్షతన ఎస్సీ కాలనిలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అందే బాబయ్య ,బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్ పాల్గొన్నారు. మరియు వారితో పాటు బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి శివశంకర్,మండల ఉపాధ్యక్షులు కృష్ణా, శ్రీశైలం, యాదగిరి,రమేష్, వెంకటేష్, యాదగిరి గౌడ్, హరిక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు. అందే బాబయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్రమోదీ పాలన రామరాజ్యం అని, గతంలో మరి ఇప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ రాక్షసుల పాలన అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి దోచుకోవడం దాచుకోవడం ఈ రెండే తెలుసని,ప్రజల అభివృద్ధి వారి సంక్షేమం వారికి అవసరం లేదని అన్నారు. దళితుల ఓటు బ్యాంకు తో ఇన్ని రోజులు వారి ఆటలు కొనసాగాయని,ఇకపై వారి ఆటలు కొనసాగవని ప్రజలు చైతన్య వంతులయ్యారని బాబయ్య పేర్కొన్నారు. ఇది ఎనకటి కాలం కాదని, ఇది నయా భారత్ అని పేర్కొన్నారు ప్రజలను ముఖ్యంగా దళిత ఓటు బ్యాంకు పైన ఆధారపడిన కాంగ్రెస్ కు కాలం చెల్లిందని తెలిపారు. ఎంకనోళ్ల వెంకటేష్ సమావేశాని ఉద్దేశించి మాట్లాడుతూ 11 ఏళ్ల ప్రధానిగా నరేంద్రమోదీ నిరంతరం ప్రజల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారని,అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా నరేంద్రమోదీ ,బీజేపీ పార్టీ చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ,దళితుల ఓటు బ్యాంకు అవసరం తప్పిస్తే,కాంగ్రెస్ వాళ్ళకి దళితుల అభివృద్ధి పట్టదన్నారు. బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చాకే ఎస్సీ సామాజిక వర్గంలో మార్పు వచ్చిందని, గతంలో కాంగ్రెస్ పార్టీ పాలించిన వారిని గుర్తించలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి గాని పార్టీకి గానీ అంబేద్కర్ గురించి మాట్లాడే నైతిక హక్కు గానీ లేదని అన్నారు. అంబేద్కర్ ను అడుగడుగున అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని, అదే కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కు భారతరత్న ఎందుకు ఇవ్వలేదని, అంబేద్కర్ ఫోటూను పార్లమెంట్ లో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ ను ప్రత్యేక్ష ఎన్నికల్లో రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఓడించింది ఆ పార్టీ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎన్నో సవరణలు వారి స్వలాభం కోసం చేశారని కాంగ్రెస్ పార్టీ నీ విమర్శించారుడబ్బు మద్యం పంచకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లోకి రావాలి అని, డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి ఇవే ఆయుధాలను పేర్కొన్నారు ప్రజలు బీజేపీ పక్షాన ఉన్నారని వారిని డబ్బుతో కొనలేరని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు అంబేద్కర్ గురించి పాట పాడి అందరినీ ఆకర్షించుకున్నారు అని తెలిపారు.

# దాతల సహకారం అభినందనీయం

● డీఈవో యాదాద్రి భువనగిరి జిల్లా కే సత్యనారాయణ



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 20:** రామన్నపేట మండలం బోగారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దాతల సహకారంతో నోట్ బుక్స్ పెన్నులు అందించడం జరిగినది ఒకటి నుంచి ఏడవ తరగతి విద్యార్థుల్లో ప్రథమ ద్వితీయ ర్యాంకులు పొందిన విద్యార్థులకు నగదు అందించడం జరిగినది డీఈవో సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించినారు అనంతరం మాట్లాడుతూ గ్రామంలో దాతల సహకారం చానా గొప్పది అని పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు మండల వ్యాప్తంగా అడ్మిషన్స్ కచ్చితంగా పెంచాలని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని నాణ్యమైన భోజనంమంచి వాటర్ సదుపాయం కల్పించాలని అవసరమైతే గ్రామాల్లో దాతలతో చర్చించివిద్యార్థులకు కావలసిన అవసరాల గురించి చర్చించి వాటిని పరిష్కరించాలని తెలుపుతూమండల వ్యాప్తంగాప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన తప్పకుండా పాటించాలని సూచించారుఈ కార్యక్రమానికి పూర్వ ప్రధానోపాధ్యాయులు స్థానిక ఎంఈఓ గవ్వ.జ్యోతి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కే .శేఖర్ ప్రధానోపాధ్యాయులు మస్కు వెంకట్ రెడ్డి దాతలు కూనూరు సాయికుమార్ గౌడ్ కోనూరు మల్లేశం గౌడ్ ఊట్కూరి మంజుల గండ్ల మమత చింతల వెంకటేష్ చైర్మన్ అంతటి ధనమ్మ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



# రాజీవ్ గృహ కల్పకు బస్సులను పెంచిన కుషాయి గూడా డిపో మేనేజర్ మహేష్ కుమార్

● అభినందనలు తెల్పిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఈగ శ్వేత

● సంతోషన్ని వ్యక్తం చేసిన ఉమ్మడి కాలనీ నాయకులు

**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జూన్ 20:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మాయి గూడా మున్సిపాలిటీలోని అహ్మద్ గుడ డబుల్ బెదురూమ్ – రాజీకే కాలనీలల్లో బస్సుల సంఖ్య పెంచాలని కుషాయిగూడ డిపో మేనేజర్.మహేష్ కుమార్ ను కలిసి విన్నవించగ వెంటనే స్పందించారు గతంలో 2 బస్సులు 20 ట్రిప్పులు తిరిగే వి కొత్త గా అహ్మద్ గుడ కాలనీ రావడం జనబా పెరగడం వలన ఆర్ టి సి కుషాయిగూడ డిపో నుంచి ఇప్పుడు 5 బస్సులు 45 ట్రిప్‌లు వచ్చే విధంగా ప్లాన్ చేసి షెడ్యుల్ ప్రకటించి ఇచ్చారు. ప్రయాణికులు కాలని వాసులు సమన్వయం తో రవాణా సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని మేనేజర్ మహేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో..అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్.ఈగ శ్వేత రాజీకే కాలనీ మరియు అహ్మద్ గుడ డబుల్ బెడ్ రూమ్.ఫేస్-1 అధ్యక్షులు.విజయ్ కుమార్, అహ్మద్ గుడ పేస్ -2 అధ్యక్షుడు .శ్రీహరిగౌడ్, కార్యదర్శి.షేక్. ఉపధ్యక్షులు.పరశురామ్.ట్రెజరర్. యాస్మినాసుల్తానా, సంతోష్. సురేష్.రమణ.మోహన్.నర్సింగ్ రావు, విష్ణు.కధీర్.సయ్యద్. కుమార్. తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. కాలనీ కీ బస్సులు సంఖ్య పెంచినందుకు .రెండు కమిటీ లు హర్షం వ్యక్తం చేశారు.



# ఆరోగ్యానికి సంపూర్ణ ప్రదాత

# యోగా అభ్యాసం

- నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు
- యోగాసనాలు ఆరోగ్యకరమైన జీవన విధానాలకు ప్రతిరూపాలు
- వ్యాధి నిరోధక శక్తి పెంచేందుకు యోగా అభ్యాసం ఉపయుక్తం
- యోగా అభ్యసనతో మంచి మానసిక, శారీరక ఎదుగుదల
- తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఎడిటర్ పస్తం సైదులు







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్20:** యోగా మానవ జీవితంలో ఆరోగ్య ప్రదాతగా, మానసిక,శారీరక వికాసానికి ప్రతిబింబంగా నిలుస్తుంది.అందుకే ప్రతి సంవత్సరం జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరుపుకుంటారు.ఈ వేడుకల్లో విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల వారు రాజకీయాలకు అతీతంగా ప్రముఖులు కూడా పాల్గొంటారు.దాదాపు అన్ని వయసుల వారు యోగా దినోత్సవం జరుపుకోవడం ఒక మంచి సంప్రదాయంగా వస్తుంది. ఆధునిక జీవనశైలిలో యోగా ఆవశ్యకత పరిగెడుతున్న ఆధునిక జీవన విధానాల్లో వస్తున్న మార్పుల వలన అనేక కొత్త వ్యాధులు ప్రబలుతున్నాయి.వీటిని తగ్గించుకోవడానికి డాక్టర్ల చుట్టూ ప్రదక్షిణలు చేయడం నిత్య జీవితంలో ఒక భాగంగా మారిపోయింది.ఈ క్రమంలో భారతదేశ అనేక గ్రంథాల్లో చెప్పబడిన సనాతన యోగాభ్యాసం అన్ని పరిస్థితుల్లో ప్రతి మనిషికి అవసరంగా మారింది. అయితే యోగా అభ్యసన ప్రతిరోజూ చేసే వారి సంఖ్య తక్కువ ఉండడం శోచనీయం. యోగా అభ్యసనతో ప్రతిరోజూ ఉత్సాహవంతమైన, ఉల్లాస వంతమైన, పరిపూర్ణమైనటువంటి ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరూ పొందవచ్చు అని భారతీయ యోగాభ్యాస శాస్త్రాలు నొక్కి వక్కానిస్తున్నాయి. యోగా ప్రక్రియల గురించి తెలిసినవారు యోగా అభ్యసనం అనేది ఉపయుక్తమైన ఆరోగ్య ప్రదాత అని భారతీయ పురాతన శాస్త్రాల్లో చెప్పబడి ఉందని అంటారు. యోగా అభ్యసనతో పూర్వికులు క్షేత్రస్థాయిలో ఆయురారోగ్యాలతో అనేక సంవత్సరాలు బ్రతికిన మహనీయులు,మహానుభావులు భారత పురాణ ఇతిహాసాల్లో యోగా అభ్యసనం గురించి వివరించడం అనేక సందర్భాల్లో వినిపిస్తుంది. అందుకే పూర్వం నుండే యోగా అభ్యసనం ప్రాధాన్యత ఎంత కీలకమో తెలుస్తోంది.యోగా దినోత్సవం దాని ప్రభావం2015 సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రారంభమైన యోగా దినోత్సవం, దాని ప్రాముఖ్యత మానవుని జీవన ఆరోగ్యానికి మహా ఆయుధంగా ప్రపంచ దేశాలకు అర్థమైందని తెలుస్తుంది.ముఖ్యంగా యోగాసనాలు మానసిక,శారీరక ఆరోగ్య పరిస్థితులను సమతుల్యంగా ఉంచుతాయని చెబుతారు.యోగా అభ్యసనం జీవన విధానంలో ఒక భాగంగా అలవాటు చేసుకుంటే మంచి సత్ఫలితాలు వస్తాయని యోగా అభ్యాసకులు చెబుతుంటారు.యోగాసనాలు మరియు వాటి ప్రయోజనాలు మానసిక ప్రశాంతత,శారీరక శక్తి, కావలసిన రోగ నిరోధక శక్తిని కలిగి ఉండడానికి, మానవ శరీర అవయవ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించే జీవనాడి కణాల ఆరోగ్య స్థితికి యోగాసనాలు ఎన్నో ఉన్నాయి. వజ్రాసనం, యోగముద్ర, సూర్య నమస్కారము, త్రికోణాసనము, ప్రాణా యామము, ధ్యానము లాంటి అనేక యోగాసనాలు విద్యార్థి దశ నుండే పిల్లలు,పెద్దలు కూడా క్రమక్రమంగా అవసరమైన రీతిలో యోగా గురువుల సమక్షంలో నేర్చుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.మానవ జీవన గమనంలో తప్పనిసరిగా యోగాసనాలు వేయాలి. మానసిక ప్రశాంతతను, మంచి ఆలోచనా విధానాలను, మంచి శక్తికి, ఆయురారోగ్యానికి యోగా విద్య ఎంతగానో ఉపయోగపడుతుంది. యోగాసనాలు వ్యాధి నిరోధక శక్తిని ఎక్కువ చేయడమే కాకుండా ప్రతి వ్యాధి నివారణ కు అవసరమైన యోగాసనాలు యోగా శాస్త్రంలో ఉన్నాయి. శరీరానికి వచ్చే వ్యాధులకు యోగా ఆసనాలు కచ్చితంగా నివారణ ప్రక్రియలుగా ప్రతిబింబిస్తూంటాయి.దేశంలో ప్రతి పాఠశాలలో యోగా విద్యపై అవగాహన కల్పించేందుకు, మానవ విలువైన జీవన విధానాలకు ప్రతిగా నిలిచేందుకు దేశ వ్యాప్తంగా అన్ని విద్యాలయాల్లో కూడా యోగా దినోత్సవం జరిపేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.యోగా శాస్త్రంలో ప్రతి ఆసనం కొన్ని రకాల వ్యాధులను నివారిస్తుంది. నివారించడమే కాకుండా భవిష్య త్తులో అలాంటి వ్యాధులను తిరిగి దరి చేరనీయకుండా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని యోగా సాధన గురువులు చెప్తుంటారు.



తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఎడిటర్ పస్తం సైదులు

# పాఠశాల స్థాయిలోనే యోగాకు ప్రణాళిక రావాలి



- పిల్లలకు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభ్యం
- ఆరోగ్యకరమైన సమాజానికి ఇది ఎంతో అవసరం

**న్యూఢిల్లీ,జూన్20:** ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాఠశాలస్థాయి నుంచే యోగాను అలవాటు చేయాలన్న డిమాండ్ ఉంది. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పుడిప్పుడే దీనిని ఓ క్లాస్‌గా గుర్తించి అలవాటు చేస్తున్నారు. సరస్వతీ శిశుమందిర్ లాంటి వాటిలో ఇది తప్పనిసరిగా ఉంటోంది. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సి ఉంది. ఆట పాటలు, యోగాసనాలతో పిల్లల్లో మానసిక ఆరోగ్యం నింపేందుకు ముందుకు రావాల్సి ఉంది. క్రీడాంశాల్లో యోగగాను జోడించి అనేక ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ప్రతి ఏటా విద్యాశాఖ ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందిస్తోంది. ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి మారిన పాఠ్యాంశాల ఆధారంగా బోధన తీరు మెరుగపడేలా చర్యలు తీసుకుంటుంది. ఎన్నో ఏళ్లుగా వ్యాయామ ఉపాధ్యా యులకు ఎలాంటి శిక్షణ తరగతులు లేవు. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థుల ఆరోగ్యం, ఇతర అంశాలపై దృష్టిసారించలేక పోతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన విద్యాశాఖ వ్యాయామ ఉపాధ్యాయులకు నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించింది. యోగా, ఆరోగ్యం, కరాటే, మానసిక అంశాలపై తర్ఫీదునిచ్చారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యం పాఠాలు బోధించేలా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు కరవయ్యాయి. ప్రార్థన చేసేందుకు స్థలం కొరత పీడిస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఏడాదిలో స్వాతంత్య, గణతంత్య వేడుకల సమయంలో తప్ప క్రీడా పోటీల ఊసేలేదు. ఆసక్తి ఉన్నా విద్యార్థుల్లో ప్రతిభ కనుమరుగవుతోంది. అప్పడప్పుడు మండల, జిల్లా స్థాయి పోటీలకు తప్ప రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు కరవైంది. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలుగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రాధాన్యం లేక నిరాశకు గురవుతున్నారు. ఇన్నాళ్లుగా ఈ అంశాలకు దూరమైన పిల్లలకు సంపూర్ణత చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. మానసిక వికాసం, శరీర దారుఢ్యంతోపాటు మెదడు చురుకుదనంతో ఉండేలా సమగ్ర నిరంతర మూల్యాంకనం విధానంలో భాగంగా వ్యాయామ విద్యను తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయించారు. యోగా, ఆత్మరక్షణ కోసం కరాటే, క్రీడలు, ఆర్యోగంతో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు ను చక్కదిద్దుకుంటారు. ఆటలతోపాటు వ్యక్తిగత ఆరోగ్య పాఠాలు బోధించాలి. క్రీడల్లో ఉత్తేజపూరితంగా తర్ఫీదు ఇచ్చేలా శిక్షణ ఇవ్వాలి.. ప్రతి రోజు వ్యాయామ, ఆరోగ్య విద్యను అమలు చేసేందుకు ప్రణాళికలు చేపట్టాలి. యోగాకు ప్రతి రోజు ఓ పీరియడ్ కేటాయించాలని సూచిస్తున్నారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రోజువారీగా నిర్ణయించిన ప్రణాళికను అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలి. క్రీడా మైదానాలను సిద్ధం చేయాలని, బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్న డిమాండ్లు ఉన్నాయి. ఇతర దేశాల్లో బాల్య దశలోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్నారు. మన దగ్గర ఆటలాడు కోవాలనే ఆసక్తి ఉన్నా ఆట స్థలం కరువే...ప్రతిభ ఉన్నా శిక్షకుడి సేవలు దూరమే...ఎలాంటి శిక్షణ లేకున్నా ఏకలవ్యులా పలు పోటీల్లో విద్యార్థులు సత్తాచాటుతున్నారు. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ...మరికొన్నిటికి పోస్టుల మంజూరు లేదు...విద్యార్థుల్లో మానసిక పరిపక్వత లోపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు ఆందోళన కల్గిస్తున్నాయి. క్రీడా మైదానాలు లేని చోట సమీపంలో అందుబాటు లో ఉన్న స్థలాలను ఎంపిక చేసుకుని తీసుకోవాలి. సగానికిపైగా ఖాళీలు ఉండటంతో వీటిని భర్తీ చేయాలి. క్రీడాకారుల ప్రయోజనం కోసం ఆట వస్తువులు, ఇతర వసతులు కోసం నిధులను కేటాయించాలి. విద్యాక మిటీ సభ్యులను భాగస్వాములను చేసి ప్రజా విరాళాలతో ముందుకుసాగేలా ప్రతిపాదనలు తయారు చేసుకోవాలి. ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య అమలు చేస్తున్నప్పటికీ ప్రాథమికస్థాయిలో లేకపోవడం అన్యాయమే. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను పకడ్బందీగా అమలు చేస్తుండగా ప్రైవేటు పాఠశాలల పరిస్థితి ఏంటనేది ప్రశ్నార్థకమే. పలు పాఠశాలలకు క్రీడా వసతులు లేవు. పాఠశాలల గుర్తింపునకు ముందు కనీస వసతులు ఉంటేనే అనుమతి పత్రం ఇవ్వాలి. నిబంధనలు పాటించకుండానే అనుమతులు ఇవ్వడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రార్థన చేసుకునేందుకూ స్థలం లేకపోవడం గమనార్హం. ప్రైవేటు పాఠశాలల్లో కూడా వ్యాయమ విద్య పక్కాగా అమలు చేస్తే క్రీడా వెలుగులు అందుతాయి.

# మన నేరెళ్లను మనమే మరిచామా

- మిమిక్రీ కళకు ప్రాణం పోసిన వేణుమాధవ్
- ప్రపంచానికి ప్రతిభను చాటిన మహనీయుడు



**వరంగల్,జూన్20:** మిమిక్రీ అనే కళను ప్రపంచానికి పరిచయం చేసి, దానిని ఐక్యరాజ్య సమితి వరకు తీసుకెళ్లిన ధీశాలి మన నేరెళ్ల వేణుమాధవ్ ధన్యజీవి. అంతటి మహానుభా వుడు ఓ సామాన్యుడిలా మన కళ్లముందే నడయాడి మనలను వీడి వెళ్లారు. జూన్ 19న ఆయన వర్ధంతి. అయితే 19న పెద్దగా ఆయనను ఎవరూ పట్టించు కోలేదు. స్మరించుకో లేదు. ఆయన ప్రేమించి, ప్రవచించిన మిమిక్రీని సజీవంగా మనకందిం చారు. మిమిక్రీ ఉన్నన్నాళ్లు నేరెళ్ల వేణుమాధవ్ మనకు సాక్షాత్కరిస్తూనే ఉంటారు. వరంగల్ నుంచి ప్రారంభమైన నేరెళ్ల వేణుమాధవ్ మిమిక్రీ ప్రస్థానం ఐరాస వరకు వెళ్లిందంటే తెలుగువారిగా మనకన్న గర్వించేవారు ఉండరు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కాలంలోనే అమెరికాలో ప్రదర్శనకు అవకాశం రావడంతో ఆయన పేరు దేశ వ్యాప్తంగా మార్మోగినప్పుడు తెలుగువారి గుండెలు మరింత పులకించి ఉంటాయి. ఆనాటి ఘటనలు తలుచుకుంటే నేటికీ మనం పులకించకుండా ఉండలేం. ఓ కళను సృష్టించిన స్రష్ట ఆయన. దానిని శబ్దప్రక్రియగా ఓ సబ్జక్టుగా రూపొందించి భావి తరాలకు మార్గం చూపారు. అయినా పురాణాల్లోనే ఇలాంటి చాతుర్యం ఉందని, అదంత భగవత్ కృప అని చెప్పుకుని, తన గొప్పతనమేమీ లేదని చెప్పుకోవడం ఆయన ఉదాత్తకు తార్కాణం. తనకు అబ్బిన మిమిక్రీ కళను ప్రపంచ వ్యాప్తంగా సుమారు 30 దేశాల్లో ప్రదర్శనలుగా ఇవ్వడం ఒక ఎత్తయితే 1971లో ఐక్యరాజ్య సమితిలో ప్రపంచ ప్రముఖుల గొంతులను అనుకరించి ప్రపంచం దృష్టినీ ఆకర్షించడం మరొక ఎత్తు. తన గొంతులో వెయ్యి గొంతుకలను పలికించడం ద్వారా మిమిక్రీ కళను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కళాకారుడు తెలుగువాడయినందుకు... భారతీయుడైనందుకు మనమంతా గర్వపడాలి. పదో ఏటలోనే మిమిక్రీ కళపై మక్కువ పెంచుకున్న నేరెళ్ల తన ఆశయం మేరకు మిమిక్రీపైనే దృష్టి సారించి దానిని జగద్విఖ్యాతం చేయకుండా ఉండివుంటే ఇవాళ మిమిక్రీ అన్నది ప్రపంచానికి తెలిసేది కాదు. ఆయన జీవితం ఓ పాఠం. ఆధునిక తరానికి ఓ సక్సెస్ స్టోరీ. పోతన పుట్టిన ఓరుగల్లులో పుట్టిన మట్టిబిడ్డగా వేణుమాధవ్ తన గళం బలంతో ప్రపంచాన్ని శాసించారు. తొలితరం నటుడైన చిత్తూరు నాగ య్య స్వరాన్ని అనుకరిం చడం ద్వారా తన కళా ప్రస్థానానికి బాటలు వేసుకున్న ది మొదలు ఆయన గొంతుకలో ఎందరి గొంతుకలు ఇమిడి పోయాయో చెప్పలేం. మహామహులే ఆయన గొంతుకకు పాదా క్రాంతులయ్యారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టినా..తనకు గుర్తింపు తెచ్చిన మిమిక్రీని మాత్రం వదలకుండా పెనవేసుకుని పోయారు. అలా మొదలైన ప్రస్థానం పది వేల ప్రదర్శనల వరకు కొనసాగిందంటే ఆయన పట్టుదల ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. మిమిక్రీకి ఏమాత్రం గుర్తింపు లేని రోజుల్లోనే ఆ కళపై మక్కువ పెంచుకుని దానికి అర్థం పరమార్థం చెప్పి ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి మన వేణు మాధవ్ ధన్యజీవి. ఆయన ప్రతిభాపాటవాలను గుర్తించిన భారత ప్రభుత్వం 2001లో పద్మశ్రీ పురస్కారాన్ని అందజేసింది. కాకతీయ విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్లు ఇచ్చి సత్కరించాయి. వివిధ రాష్టాల్లో ఆయన లెక్కలేనన్ని పురస్కా రాలు, సత్కారాలు అందుకున్నారు. తిరుపతిలో అభిమానుల నుంచి గజారోహణ సత్కారం అందుకున్నారు.

# 8 వసంతాలు... కొత్త ప్రయత్నం

అగ్ర నిర్మాణ సంస్థలు అప్పుడప్పుడూ కొత్తతరంతో... పరిమిత వ్యయంతో కూడిన సినిమాలు కూడా నిర్మిస్తుంటాయి. అలా మైత్రీ మూవీ మేకర్స్ నుంచి వచ్చిన చిత్రమే... '8 వసంతాలు'. పలువురు కొత్తతరం నటులు కలిసి నటించిన ఈ చిత్రం శుక్రవారం పరేక్షకుల ముందుకు వచ్చింద. ఓ ప్రేమజంట జీవితంలోని 8 వసంతాల కథ ఇది. శుద్ధి అయోధ్య (అనంతిక సనీల్‌కుమార్) అనే యువతి ఓ రచయిత. ఊటీలో ఉంటూ తన టీనేజ్‌లోనే ఓ పుస్తకం రాస్తుంది. దాంతో ఎంతోమంది అభిమానుల్ని సొంతం చేసుకుంటుంది. మార్షల్ ఆర్ట్స్‌లోనూ ఆమె ప్రావీణ్యం సంపాదిస్తుంది. ప్రయాణాలు, రచనలు, మార్షల్ ఆర్ట్స్‌తో గడుపుతున్న ఆమె జీవితంలోకి వరుణ్ (హను రెడ్డి) వస్తాడు. కొన్ని రోజుల్లోనే ఇద్దరి మనసులు కలుస్తాయి. వరుణ్ తన మనసులోని మాటని చెబుతాడు. శుద్ధి కొంత సమయం కావాలని కోరుతుంది. అందుకు వరుణ్ కూడా అంగీకారం చెబుతాడు. అలా కొన్ని నెలలు గడిచిపోతాయి. ఆ తర్వాత శుద్ధి తన మనసులోని ప్రేమని వ్యక్తపరచాలని ఎంతో ఆత్రుతగా వరుణ్ దగ్గరికి వస్తుంది. మరి వరుణ్... ఆమె ప్రేమని స్వీకరించాడా ఈ మధ్యలో వరుణ్ జీవితంలో ఏం జరిగింది వరుణ్ విదేశాలకు వెళ్లిపోయిన తర్వాత ఆమె జీవితంలోకి వచ్చిన సంజయ్ (రవి దుగ్గిరాల) ఎవరు శుద్ధి ఎనిమిది వసంతాల ప్రేమ ప్రయాణంలో ఎన్నో మలుపులు చోటుచేసుకున్నాయన్నది చిత్ర కథ. 8 వసంతాలు కవితాత్మకంగా సాగే ఓ ప్రేమకథ ఇది. తెరపైన కనిపించే ప్రతి ఫ్రేమ్... ప్రతి సంభాషణ భావుకతని నింపుకొని ఉంటాయి. విజువల్స్ వరకూ కట్టిపడేసినా... ఒక దశ దాటిన తర్వాత సంభాషణలే కృత్రిమంగా అనిపిస్తాయి. అవి సినిమాపై ఏమాత్రం ప్రభావం చూపించకపోగా, పాత్రలతో పనిగట్టుకొని పలికించినట్టుగా అనిపిస్తాయి. భావుకత గురించి ఎక్కువగా ఆలోచించిన దర్శకుడు... భావోద్వేగాల సంగతిని మరిచిపోయాడు. దాంతో కథ హృదయాల్ని తాకదు. కథనం నెమ్మదిస్తుంది. కొంతలో కొంత ప్రథమార్ధం ఈ సినిమాకి బలం. వరుణ్, శుద్ధి కలవడం, ఆ ఇద్దరి మధ్య ప్రేమ చిగురించే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. విరామ సన్నివేశాలు ద్వితీయార్ధంపై ఆసక్తిని పెంచుతాయి. అందంగా కనిపించిన హను రెడ్డి, అనంత మధ్య కెమిస్ట్రీ, హెషామ్ సంగీతం సినిమాని ఆకర్షణీయంగా మార్చేశాయి. అయితే విరామం తర్వాత సినిమా పూర్తిగా గాడి తప్పినట్లు అనిపించింది. ద్వితీయార్ధంలోని ప్రేమకథలో ఏమాత్రం బలం లేకపోగా, చాలా సన్నివేశాలు మెలో డ్రామాని తలపిస్తాయి. సంజయ్ రాసిన రాణిమాలిని అనే వేశ్య కథని చదివి, అతనితో ప్రేమలో పడటం కానీ, ఆ ప్రేమని త్యాగం చేయాలనుకోవడం కానీ ఏమాత్రం సహజంగా అనిపించదు. ప్రథమార్ధంలో శుద్ధి పాత్ర ఎంత బలంగా, ఎంత హుందాగా కనిపిస్తుందో... చివరికి వచ్చేసరికి ఆ పాత్ర తాలూకు ప్రభావం తగ్గిపోతుంది. అనంతిక సనిల్‌కుమార్ అందం, ఆమె నటన ఈ సినిమాకి ప్రత్యేకం. ఆమె స్క్రీన్ ప్రజెన్స్



ప్రేక్షకుల్ని కళ్లు తిప్పుకోనీయకుండా చేస్తుంది. హావభావాలు అద్భుతం అనిపిస్తాయి. లవర్‌బాయ్‌గా కనిపించిన హను రెడ్డి ప్రేమకథలకి తగ్గ హీరో అనిపిస్తాడు. అతని స్క్రీన్ ప్రజెన్స్ కూడా చాలా బాగుంది. భావోద్వేగాలతోనూ మెప్పిస్తాడు. మరో నటుడు రవి దుగ్గిరాల తన పాత్రకు న్యాయం చేశాడు.సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. ముఖ్యంగా విశ్వనాథ్ రెడ్డి కెమెరా పనితనం అద్భుతం అనిపిస్తుంది. ఊటీ, కశ్మీర్ అందాల్ని ఆయన తన కెమెరాతో చూపించిన తీరు మణిరత్నం సినిమాల్ని గుర్తు చేస్తుంది. హెషామ్ సంగీతం మరో హైలైట్. దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి కవితాత్మక స్పర్శతో కథని చెప్పాలనుకోవడం మెచ్చుకోదగ్గ ప్రయత్నమే.

# అల్లు అర్జున్, అట్లీ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్




**• యంగ్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ ఫిక్స్ అయినట్లు టాక్**

పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ డైరెక్షన్ లో సినిమా వస్తున్నా సంగతి తెలిసిందే. బన్నీ కెరీర్ లో 22వ సినిమాగా వస్తున్న ఈ సినిమాపై ఇప్పటి నుండే అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. కోలీవుడ్ బిగ్గెస్ట్ ప్రొడక్షన్స్ లో ఒకటైన సన్ పిక్చర్స్ అత్యంత భారీ బడ్జెట్ పై ఈ సినిమాను నిర్మిస్తోంది. దీపికా పాడుకొనే, మృణాల్ ఠాకూర్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు.కాగా ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు అనే క్యూరియాసిటీ నెలకొంది. అనిరుధ్, సాయి అబ్యాంకర్ వీరి ఇద్దరు పేర్లు గత కొన్ని నెలలుగా వినిపిస్తున్నాయి. కానీ ఎవరిని లాక్ చేయలేదు మేకర్స్. ఇప్పుడు అందుతున్న విస్వసనీయ సమాచారం ప్రకారం అల్లు అర్జున్, అట్లీ సినిమాకు కోలీవుడ్ యంగ్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ ను ఫిక్స్ చేసారని తెలిసింది. త్వరలోనే ఈ విషయాన్నీ అధికారకంగా ప్రకటించ బోతున్నారట మేకర్స్. కోలీవుడ్ లో ఇప్పుడు సాయి సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాడు. ఇప్పటికే సూర్య నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం కరుప్పు తో పాటు లోకేష్ కనగరాజ్ నిర్మిస్తున్న బెంజ్, ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్ సినిమాలకు మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇప్పుడు అల్లుఅర్జున్ అట్లీ కాంబోకు కు కూడా ఈ యువ సంచలం మ్యూజిక్ ఇస్తుండడం మనోడి క్రేజ్ ఎలా ఉందొ తెలుస్తోంది.




# సినిమా వాళ్ల కోసం సితారే జమీన్ పర్


## - ప్రియురాలు గౌరీ స్ప్రాట్‌తో కలసి వచ్చిన అమీర్ ఖాన్

బాలీవుడ్ స్టార్‌హీరో ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'సితారే జమీన్ పర్'. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఆర్.ఎస్.ప్రసన్న దీనిని రూపొందించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. సినీ తారల కోసం గురువారం సాయంత్రం ఈ సినిమా ప్రీమియర్ షో ముంబయిలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి బాలీవుడ్ స్టార్ హీరోలు షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, అలనాటి నటి రేఖ, నటుడు విక్కీ కౌశల్‌తోపాటు పలువురు హాజరయ్యారు. సినిమా వీక్షించిన అనంతరం చిత్రబృందంతో తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమిర్ ప్రత్యేకాకర్షణగా నిలిచారు. తన ప్రియురాలు గౌరీ స్ప్రాట్‌తో కలిసి ఆయన ఈ వేడుకలో సందడి చేశారు. ఆమెతో చిరునవ్వులు చిందిస్తూ ఫొటోలకు పోజులిచ్చారు.ఇదే కార్యక్రమంలో పాల్గొన్న సల్మాన్‌ఖాన్.. తన స్నేహితుడు ఆమిర్‌పై జోకులు వేశారు. ఈ సినిమా తానే చేయాల్సిందని మధ్యలో ఆమిర్ వచ్చి చేరారంటూ సరదాగా చెప్పారు. 'ఈ సినిమా తెరకెక్కించడానికి ముందు ఏం జరిగిందో మీకు తెలియదు. ఈరోజు నేను మీతో ఆ కథంతా చెబుతా. ఓసారి ఆమిర్ నన్ను ఇంటికి ఆహ్వానించి ఈ కథ గురించి చెప్పాడు. కథ నాకెంతో నచ్చింది. తప్పకుండా చేస్తానని చెప్పా. కొన్నిరోజుల తర్వాత ఆయన నుంచి ఫోన్ వచ్చింది. తానే ఈ సినిమా చేస్తున్నానని చెప్పాడు. అందుకు నేను సంతోషించాను. తన నిర్ణయాన్ని మెచ్చుకున్నాను' అని అన్నారు. అనంతరం ఆమిర్ ఖాన్ – కిరణ్‌రావు విడాకుల పైనా సల్మాన్ సరదాగా వ్యాఖ్యలు చేశారు. 'నిజం చెప్పాలంటే ఆమిర్ ఈ కథ నాకెప్పుడో చెప్పారు. ఆయన అప్పుడే ఈ సినిమాపై వర్క్ చేయాల్సింది కాకపోతే ఆ సమయంలో వేరే పేపర్ వర్క్‌లో బిజీగా ఉన్నారు' అని అన్నారు. సల్మాన్ మాటలతో అక్కడున్న ఫొటోగ్రాఫర్లు అందరూ నవ్వులు పూయించారు. ఈ ఏడాది తన 60వ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో గౌరీ స్ప్రాట్‌తో రిలేషన్ గురించి ఆమిర్ బయటపెట్టారు. ఏడాదిన్నర నుంచి ఆమె తో డేటింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా ఆమెను మీడియాకు పరిచయం చేశారు. గౌరీ కొంతకాలంగా ఆమిర్‌ఖాన్ నిర్మాణసంస్థలో సహాయకురాలిగా పనిచేస్తున్నారు. వీరి మధ్య 25 ఏళ్ల స్నేహబంధం ఉంది.

# శేఖర్ కమ్ములకు పరీక్ష పెట్టిన కుబేర




ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన తొలి మల్టీస్టారర్, పాన్ ఇండియా మూవీ 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ నిర్మించిన ఈ చిత్రానికి శేఖర్ కమ్ముల సైతం నిర్మాణ భాగస్వామి. నాగార్జున, ధనుష్, రశ్మికా మందణ్ణ కీలక పాత్రలు పోషించిన 'కుబేర' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దాదాపు 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఉన్నవారికి, లేనివారికి మధ్య వ్యత్యాసం నానాటికి పెరిగిపోతోంది తప్పితే తగ్గడం లేదు. ధనవంతులు మరీ ధనవంతులు అవుతుంటే, బీదవారు ప్రభుత్వాల సబ్సిడీలతో జీవితాల్ని వెళ్ళబుచ్చుతున్నారు. ఈ సబ్సిడీలు రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంగా ఇచ్చే తాయిలాలు మాదిరిగా అయిపోయాయి. ప్రభుత్వాధీనంలో ఉండాల్సిన ప్రధాన రంగాలు సైతం నిదానంగా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్ళిపోతున్నాయి. వాటి ద్వారా కోటాను కోట్లు సంపాదిస్తున్న ఆ కంపెనీలే ప్రభుత్వాలను ఆటాడిస్తున్నాయి. అలాంటి ఓ కార్పొరేట్ టైకూన్ కథే 'కుబేర'. దేశంలోనే అత్యంత ధనికుడైన నీరజ్ మిత్ర (జిమ్ సార్బ్) కు వరల్డ్ రిచెస్ట్ పర్సన్ గా నిలవాలనే కోరిక. దాంతో కేంద్ర మంత్రి సిద్ధప్ప (హరీశ్ పేరడి)తో డీల్ కుదుర్చుకుని లక్షల కోట్ల లంచం ఇచ్చి బంగాళఖాతంలోని ఆయిల్ డిగ్గింగ్ ఏరియాను తన వశం చేసుకుంటాడు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన లంచంలో సగం వైట్ లో, సగం బ్లాక్ లో ఇవ్వాల్సి వస్తుంది. దాంతో నిజాయితీతో నడుచుకుని జైలు పాలైన సస్పెండెడ్ సీబీఐ ఆఫీసర్ దీపక్ రాజ్ (నాగార్జున) సాయం తీసుకుంటాడు. అతన్ని జైలు నుండి బయటకు తీసుకొచ్చి... ఈ డీల్ ను ఫుల్ ఫిల్ చేసే పనిని అప్పగిస్తాడు. రంగంలోకి దిగిన దీపక్... నలుగురు బిచ్చగాళ్ళను ఎంచుకుని వారి ద్వారా కథ నడుపుతాడు. అలా వీరు ఎంచుకున్న దేవా (ధనుష్) అనే బిచ్చగాడి కారణంగా పరిస్థితులు చేజారిపోతాయి. ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు నీరజ్ ఇవ్వాల్సిన లక్షల కోట్ల లంచం ముట్ట చెప్పగలిగాడా వరల్డ్ రిచ్చెస్ట్ పర్సన్ కావాలనుకున్న నీరజ్ కోరిక నెరవేరిందా తిరుపతిలో బిచ్చగాడిగా ఉన్న దేవా... ప్రభుత్వాలను శాసించగలిగే కార్పొరేట్ టైకూన్ జీవితాన్ని ఎలా అల్లకల్లోలం చేశాడు అనేది 'కుబేర' కథ.రాజకీయ నాయకులకు బినామీలు ఉన్నట్టే... కార్పొరేట్ సంస్థలు బినామీలతో షెల్ కంపెనీస్ నిర్వహిస్తుంటాయి. వాటి ద్వారా కోటానుకోట్ల ట్రాన్సాక్షన్స్ చేస్తుంటాయి. ఒకవేళ అవినీతి నిరోధక శాఖ వంటి వారు వీరిని టచ్ చేసినా... చేతికి మట్టి అంటకుండా హాయిగా దులిపేసుకుంటారు. అనామకుల పేర్లతో దందాను సజావుగా నడిపేస్తుంటారు. ఇందులో ఆ అనామకులు నలుగురు బిచ్చగాళ్ళు! అదే ఈ కథలోని కొత్తదనం. దాంతో ఇది కోట్లకు పడగలెత్తిన ఓ మల్టీ మిలియనీర్ వర్సెస్ బెగ్గర్ కథగా మారిపోయింది. వీరిద్దరి మధ్యలో కథను నడిపేది ఓ సస్పెండెడ్ సీబీఐ ఆఫీసర్!! ఇలాంటి ఓ కథను మూడు గంటల సినిమాగా తీసి... ప్రేక్షకులను మెప్పించడం అనేది చాలా కష్టసాధ్యం. దర్శకుడిగా పాతికేళ్ళ అనుభవం ఉన్న శేఖర్ కమ్ముల వల్ల కూడా అది కాలేదు. ఈ మధ్య కాలంలో స్టార్ హీరోలు బిచ్చగాడి పాత్రలు చేయడానికి పోటీ పడుతున్నట్టుగా ఉంది. సినిమా మొత్తం కాకపోయినా.. కొన్ని సన్నివేశాలలో అయినా ఇలా డీ గ్లామర్ గా కనిపించడం జరుగుతోంది. ఇందులోనూ మల్టీమిలియనీర్ అయిన విలన్ తన డబ్బుల్ని కాపాడుకోవడానికి అలాంటి పనే చేస్తాడు. ధనుష్ బిచ్చగాడి పాత్రలో ఒదిగిపోయాడు. అతని నటనను వంక పెట్టడానికి లేదు. నిజానికి ఇందులో ధనుష్ కంటే నాగార్జున పాత్రకే నిడివి ఎక్కువ. అతని క్యారెక్టరే 360 డిగ్రీస్ ఉంది. తీవ్ర మానసిక సంఘర్షణకు లోనయ్యే ఆ పాత్రను నాగ్ బాగానే చేశాడు. అయితే ఆ క్యారెక్టర్ కు సినిమాటిక్ ముగింపు ఇవ్వడంతో తేలిపోయింది. ఇక రశ్మిక మందణ్ణ పాత్రను చూస్తుంటే 'చూడాలని ఉంది'లో సౌందర్య గుర్తొస్తుంది. ఆమె ప్రమేయం లేకుండానే పలు సంఘటనల్లో ఇరుక్కుపోతుంది. ఈ సినిమా చేయడం కూడా అలాంటిదే అనిపిస్తోంది. నటీనటుల్లో చెప్పుకోవాల్సిన మరో వ్యక్తి జిమ్ సార్బ్. కార్పొరేట్ టైకూన్ గా అదరగొట్టేశాడు. మిగిలిన వారూ సందర్భోచితంగా నటించారు. నాగ్ భార్య పాత్రను సునయన చేసింది. అయితే ఎంచుకున్న కథలో దమ్ములేకపోవడం, దాన్ని సరిగా తెర మీద ప్రెజెంట్ చేయక పోవడంతో ప్రేక్షకులు నిరాశకు గురికాకతప్పదు. సగటు ప్రేక్షకుడు కనెక్ట్ కాలేని కథను రాసుకుని శేఖర్ కమ్ముల తప్పుచేశారనిపిస్తుంది.



# నాని హిట్-3 సినిమాకు చిక్కులు

**• కథను కాపీ కొట్టారంటూ కోర్టుకెక్కిన రచయిత**

నాచురల్ స్టార్ నాని హీరోగా, శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'హిట్-3'. మే 1వ విడుదలైన ఈ సినిమా ఘన విజయం సాధించింది. నాని కెరీర్‌లోనే 100 కోట్ల క్లబ్‌లో చేరింది. అయితే తాజాగా ఈ సినిమా చిక్కుల్లో పడింది. ఈ సినిమాలో తన కథను కాపీ కొట్టారని అంటూ.. ఓమహిళ కోర్టుకెక్కింది. హిట్-1, హిట్-2 చిత్రాల సిరీస్‌లో భాగంగా శైలేష్ హిట్-3ని తెరకెక్కించారు. అయితే తన స్టోరీని కాపీ కొట్టారంటూ మహిళా రచయిత విమల్ సోని మద్రాస్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అంతేకాక విమల్ సోని నానికి వీరాభిమాని అని పేర్కొన్నారు. తాను రాసిన ఏజెంట్ 11, ఏజెంట్ కథల నుంచి హిట్-3 సినిమాను తీశారని ఆమె తెలిపారు. దీంతో హిట్-3 మేకర్స్‌పై కాపీరైట్ కేసు వేశారు. ఆమె రచించిన ఒరిజినల్ కాపీని కోర్టుకు




సమర్పించారు. అయితే గతంలో కూడా దర్శకుడు శైలేష్ కొలను ఇలాంటి వివాదాన్ని ఎదురుకున్నారు. వెంకటేష్ హీరోగా ఆయన 'సైంధవ్' అనే సినిమాను తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథను కూడా కాపీ కొట్టారు అంటూ అప్పట్లో ఆరోపణలు వచ్చాయి.